జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 116 విశాఖపట్నం | సోమవారం 02 జనవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## నూతన సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలి: జగన్




అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుసంపన్నంగా, సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని, ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని, మంచి ఆరోగ్యం అందించాలని సీఎం వైయస్ జగన్ ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం సంక్షేమం, అభివద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు.

సీఎం వైయస్ జగన్ ట్వీట్..

ప్రజలందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు. మీరు నాపై చూపిన ప్రేమ, మద్దతు, నమ్మకానికి ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ అభివద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కషి చేస్తాను. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం వైయస్ జగన్ ట్వీట్ చేశారు.

# బహుజన రాజ్యాధికార సాధన మద్దతుకు సంతకాల సేకరణ...

**ఏప్రిల్ 14 న రాజకీయ పార్టీగా అవతరించనున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి...**

**పదిలక్షల మంది సభ్యుల సంతకాలతో ఆరోజే పార్టీని ప్రకటించనున్న పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...**

**మాస్టర్ కీ ఛానల్ తెలంగాణ ఇంచార్జిగా బురాన్ ప్రభాకర్...**





హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) ఏప్రిల్ 14 వరకు పదిలక్షల మంది సభ్యుల **(మిగతా 2లో..)**

## చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీలో అపశ్రుతి.. ముగ్గురు మహిళలు మృతి..



గుంటూరు: కందుకూరు ఘటన మరిచిపోక ముందే.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సభలో మళ్లీ తోపులాట జరిగింది. గుంటూరులో చంద్రబాబు జనతా వస్త్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించి వెళ్లిపోయిన అనంతరం గందరగోళం నెలకొంది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు మృతి చెందారు. సభా వేదిక వద్ద ఒకరు మరణించగా.. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. గుంటూరులో నిర్వహించిన మీటింగ్ లో కానుకల కోసం మహిళలు భారీగా తరలివచ్చారు. ఈ సమయంలో చంద్రబాబు వెళ్లిన తర్వాత పంపిణీ కేంద్రం దగ్గర తొక్కిసలాట జరిగింది. దీంతో పలువురు మహిళలు స్పృహ తప్పి పడిపోయారు. పులువురి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో ఏటీ అగ్రహారానికి చెందిన రమాదేవి ఒకరు ఉండగా.. మరో ఇద్దరి సమాచారం తెలియాల్సి ఉంది..

## మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు : రాహుల్ గాంధీ వర్సెస్ శివరాజ్ సింగ్ చౌహాన్



భోపాల్ : ఈ ఏడాదిలో జరిగే మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయంపై పాలక బీజేపీ, విపక్ష కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని, కాంగ్రెస్ ఘనవిజయం ఖాయమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తుందని, తాను లిఖితపూర్వకంగా ఈ విషయం చెప్పగలనని, బీజేపీ డబ్బు, ప్రలోభాలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని మధ్యప్రదేశ్‌లో ప్రతి ఒక్కరికీ తెలుసని రాహుల్ పేర్కొన్నారు.కాగా, మధ్యప్రదేశ్ ఎన్నికలను కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేస్తుందని రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆ రాష్ట్ర సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ ఎద్దేవా చేశారు. తమ గురించి సానుకూలంగా మాట్లాడుకుని సంతృప్తి చెందాలన్నదే రాహుల్ ఆలోచనని శివరాజ్ చౌహాన్ వ్యాఖ్యానించారు. ఈ ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది పాలక బీజేపీ అధికారం నిలబెట్టుకుంటుందని పేర్కొన్నారు.ఇక 2024 జనవరి 6తో మధ్యప్రదేశ్ అసెంబ్లీ గడువు ముగియనుంది. 2018 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కమల్‌నాథ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగా, జ్యోతిరాదిత్య సింధియా నేతృత్వంలో 22 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌ను వీడి బీజేపీ పంచన చేరడంతో కమల్ నాథ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆపై బీజేపీ ప్రభుత్వం కొలువుతీరడంతో మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ చౌహాన్ పాలనా పగ్గాలు చేపట్టారు.

# ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షుడుగా తోట



హైదరాబాద్: బిఆర్ఎస్ విస్తరణపై చాలా సీరియస్‌గా వర్క్ చేస్తున్నారు సీఎం కేసీఆర్. ఫుల్ ఫోకస్‌తో ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రాలో భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా కీలక నాయకుడిని నియమించబోతున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడిగా మాజీ ఐఎఎస్ తోట చంద్రశేఖర్ పరిశీలనలో ఉన్నారు. సీఎం కేసీఆర్ సమక్షంలో సోమవారం పార్టీలో చేరనున్నారు తోట చంద్రశేఖర్. సోమవారం మధ్యాహ్నం 12 నుంచి తెలంగాణ భవన్‌లో చేరికలు ఉండనున్నాయి. మాజీ మంత్రి రావెల కిశోర్ కూడా బీఆర్ఎస్‌లో చేరునున్నట్లు తెలుస్తుంది. వీళ్లిద్దరితో పాటు మరికొందరు మాజీ బ్యూరోక్రాట్లు, నాయకులు కూడా బీఆర్ఎస్‌లో చేరతారని చెప్తున్నారు. తోట చంద్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం ద్వారా- ఏపీలో బలంగా ఉన్న కాపు సామాజిక వర్గం ఓటు బ్యాంకును ఎఫెక్ట్ చేసేలా కేసీఆర్ వ్యూహం రచించారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన చంద్రశేఖర్ కాపు సామాజిక వర్గానికి చెందినవారు. ఆయన పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడ్ని చేస్తే కాపుల్లో కొందరు బీఆర్ఎస్ వైపునకు ఆకర్షితులవుతారని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.తోట చంద్రశేఖర్ ఇదివరకు వైసీపీలో పని చేశారు. 2014లో ఏలూరు లోక్ సభ నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగి.. టీడీపీ అభ్యర్థి మాగంటి బాబు చేతిలో పరాజయం పాలయ్యారు. ఆ తరువాత జనసేనలో చేరి.. యాక్టివ్‌గా పనిచేస్తున్నారు. అప్పటి నుంచి పవన్ సన్నిహితుల్లో ఒకరిగా మెలుగుతున్నారు. 2019 ఎన్నికల్లో గుంటూరు వెస్ట్ నుంచి పోటీ చేసినా.. ఫలితం దక్కలేదు.ఇక రాజధాని అమరావతి ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. దీనికి సంబంధించిన అద్దె భవనాన్ని కూడా కేసీఆర్ ఫైనల్ చేసినట్లు చెబుతున్నారు ఆ పార్టీ నాయకులు. ఈ వ్యవహారాలు అన్నీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చూసుకుంటున్నారు.

## పటాకుల కర్మాగారంలో పేలుడు.. ముగ్గురు దుర్మరణం



ముంబై: మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఇవాళ ఉదయం ఓ కెమికల్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలింది. ఈ ఘటనలో ఒక కార్మికుడు ప్రాణాలు కోల్పోగా, మరో 14 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఆ ఘటనను మరువకముందే అదే రాష్ట్రంలోని సోలాపూర్ జిల్లాలో ఈ సాయంత్రం మరో దుర్ఘటన చోటుచేసుకుంది.సోలాపూర్ జిల్లాలోని షిరాలే గ్రామంలోగల పటాకుల తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఆ కర్మాగారంలో పనిచేసే ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురికి తీవ్రంగా గాయాలయ్యాయి. గాయపడిన కార్మికులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.



## త్వరలోనే పరిపాలన రాజధానిగా విశాఖ : మంత్రి బొత్స

అమరావతి: మంత్రి బొత్స సత్యనారాయణ విశాఖ రాజధానిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు, మూడు నెలల్లోనే విశాఖ పరిపాలన రాజధాని కాబోతోందన్నారు. సీఎం జగన్ కూడా విశాఖలోనే ఉంటారని స్పష్టం చేశారు. అనంతరం భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ఫిబ్రవరిలోగా శంకుస్థాపన చేస్తామని పేర్కొన్నారు. గతేడాది కంటే కొత్త ఏడాదిలో మరింత అభివృద్ధి జరగాలని వెల్లడించారు. విశాఖను ఏపీ పరిపాలన రాజధాని చేయడం వైసీపీ ప్రభుత్వ విధానమని తెలిపారు. సీఎం జగన్ కూడా విశాఖలో ఉంటారని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

## దేశ వ్యాప్తంగా జైనుల నిరసన..



న్యూఢిల్లీ: జైనులు దేశ వ్యాప్తంగా భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. జార్ఖండ్ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే గుజరాత్‌లోని జైన్ ఆలయం ధ్వంసం సంఘటనను ఖండించారు. జార?ండ్‌లోని పార్శ్వనాథ్ హిల్స్ వద్ద జైనుల పవిత్ర ప్రార్థనా మందిరం సమీద్ శిఖర్జీ ఉంది. జైనుల ఆధ్యాత్మిక గురువులైన 24 మంది తీర్థాంకరులలో 20 మంది ఇక్కడ మోక్షం పొందినట్లు జైనుల నమ్మకం. అయితే జార?ండ్‌లోని సీఎం హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. జైనులకు చెందిన ఈ పవిత్ర స్థలాన్ని పర్యాటక ప్రాంతంగా ప్రకటించింది.ఈ నేపథ్యంలో సమీద్ శిఖర్జీ పవిత్రత దెబ్బతింటుందని జైనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జార?ండ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జైన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం దేశ వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఇండియా గేట్ వద్దకు జైనులు భారీగా తరలివచ్చారు. సమీద్ శిఖర్జీని టూరిస్ట్ ప్రాంతంగా ప్రకటించడాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాగా, డిసెంబర్ 16న గుజరాత్‌లోని ఒక జైన దేవాలయాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో నిరసనల సందర్భంగా ఈ సంఘటనను కూడా జైనులు ఖండించారు. మరోవైపు విశ్వహిందూ పరిషత్‌తోపాటు ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ కూడా జైనుల నిరసనలకు మద్దతు తెలిపారు. జార?ండ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484



ఎక్స్ ఎమ్మెల్సీ అన్నం.సతీష్ ప్రభాకర్ కి ,2023వ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సన్మానిస్తున్న పొన్నూరు ఎంఈవో ఆర్.శోభా చంద్, గురజాల. శ్రీనివాసరావు.

# బహుజన రాజ్యాధికార సాధన మద్దతుకు సంతకాల సేకరణ...






































(మొదటి పేజీ తరువాయి)

సంతకాలు సేకరించి, పది లక్షలకు పైగా మెంబర్షిప్ తో రాజకీయ పార్టీ గా అవతరించనుంది. మాస్టర్ కీ ఛానల్ కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమం లో కేక్ కట్ చేసి స్నేహ గ్రూప్ సిబ్బందికి మరియు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాస్టర్ కీ ఛానల్ బహుజనుల ఛానల్ అని బహుజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, బహుజన రాజ్యాధికారం సాధించడానికి బహుజనులకు గొంతుకగా నిలుస్తుందన్నారు.పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో పది లక్షల మంది సంతకాల సేకరణ చేస్తూ ఏప్రిల్ 14 రోజున రాజకీయ పార్టీ ని ప్రకటిస్తామని ఆయన తెలిపారు. బహుజనులు అందరు పార్స్ బలోపేతం కోసం కృషి చేయాలని, బహుజన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఎస్సీల మతస్వేచ్ఛకు పార్స్ మద్దతు ప్రకటిస్తుందని,కుల రహిత సమాజం కొరకు అందరు పాటుపడాలని,2016 నేషనల్ శాంపిల్ సర్వే లెక్కల ప్రకారం కులాల జనాభా నిష్పత్తి బీసీలు 41,ఎస్ సి లు 20, ఎస్ టి లు 9, ఒ సి లు 30 శాతం జనాభాగా ఉండగా ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ మాత్రం బీసీలు 27, ఎస్ సి లు 15.5, ఎస్ టి లు 7.5, ఒ సి లు 50 శాతంగా ఉందని,రిజర్వేషన్ కావాలో లేక చట్ట సభలలో రిప్రజెంటేషన్ కావాలో బహుజనులు ఒక్కసారి ఆలోచించాలన్నారు.జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని పార్స్ ప్రతిపాదిస్తుందన్నారు.5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి ఎమ్మెల్యే గా, ఎమ్మెల్సీ గా ఒకరు ఉండాలన్నదే పార్స్ అభిమతమని ఆయన తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమాజం కొరకుకులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు పలకాలని బహుజనులకు పిలుపునిచ్చారు.రిజర్వేషన్ సిస్టమ్ వలన బాధ పడుతున్న ఒ సి / ఎఫ్ సి లను ఎ బి సి డి లుగా విభజించాలని,ఆంధ్రప్రదేశ్ జనాభా లో 15 శాతంగా ఉన్న కాపులకు 15 శాతం రిజర్వేషన్స్ (రిప్రజెంటేషన్స్) ఇవ్వాలని,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రెడ్డి తర్వాత కమ్మ కులస్తులు మాత్రమే పరిపాలిస్తున్నారని,రాజకీయ సేవా రంగాన్ని వ్యాపారరంగంగా మార్చి ఓటర్లను కొనుగోలు చేసే వస్తువుగా మార్చి, బహుజనులను బానిసలుగా తయారు చేస్తున్నారన్నారు.మన రెండు తెలుగు రాష్ట్రాలలో అభివృద్ధి జరగాలంటే పరిపాలనలో మార్పు రావాలన్నారు. ఆ మార్పు రాష్ట్రాల అభివృద్ధి కోరుకునే అత్యధికజనాభా ఉన్న బహుజనులు ఈ రాష్ట్రాలను పరిపాలించాలని,ఆ క్రమంలోనే మహాత్మా, పూలే మరియు అంబేద్కర్ ఆశయాలను ఆచరణాత్మకంగా ఆదర్శవంతంగా పాటించడానికి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ సమితి ఆధ్వర్యంలో బహుజనులకు రాజ్యాధికారం వస్తే ఉచిత విద్య, వైద్యం పేదరిక నిర్మూలన నిరుద్యోగ సమస్య లేకుండా చెయ్యటం, మండల కమీషన్, సచ్చార్ కమిటీ మరియు సబ్ ప్లాన్ ఫండ్స్ ను ఇంప్లిమెంటేషన్ చేయడం లాంటి రాష్ట్రాల అభ్యుదయానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. పార్స్ ఆశయాలు, బహుజనులకు రాజ్యాధికారం వస్తే చేపట్టబోయే విధానాలు నచ్చిన ప్రతీ ఒక్కరు తమ సంతకం ద్వారా పార్స్ కు మద్దతు తెలపాలన్నారు. లక్షల్లో సంతకాల సేకరణ చేసి బహుజన రాజ్యాధికార సాధన దిశగా మన బలాన్ని చాటుదామని,50 శాతం రిప్రజెంటేషన్ మహిళలకు 50 శాతం రిప్రజెంటేషన్(రిజర్వేషన్స్) కల్పించడమే పార్స్ ధ్యేయం అన్నారు.బీసీలను సీఎం చెయ్యాలన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే పార్స్ నినాదం అని అధిక జనాభా ఉన్న బీసీలకే అధికారం దక్కేలా చేస్తూ,ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలకు మద్దతు ఇవ్వాలని ఇవే పార్స్ ఆశయాలు, లక్ష్యాలు అని అన్నారు. ఈ సందర్భంగా సంతకాల సేకరణ పత్రాన్ని విడుదల చేశారు.

## మాస్టర్ కీ ఛానల్ తెలంగాణ ఇంచార్జ్ గా బురాన్ ప్రభాకర్...

మాస్టర్ కీ టివి (అంబేద్కర్ టివి ) ఛానల్ తెలంగాణ రాష్ట్రం లో బహుజనులను సంఘటితం చేసే దిశగా మరో ముందడుగు వేస్తూ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి గా బురాన్ ప్రభాకర్ ను ప్రకటించింది. ఈ మేరకు మాస్టర్ కీ (అంబేద్కర్ టివి )ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు,బురాన్ ప్రభాకర్ ను తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి గా ప్రకటించారు.

ఈ సందర్భంగా బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల గొంతుకగా మాస్టర్ కీ ఛానల్ (అంబేద్కర్ టివి ) ని నిలబెట్టడంలో నిర్వ్వరామంగా కృషి చేస్తానన్నారు. బహుజనులను యజమానులుగా చేస్తున్న ఏకైక ఛానల్ మాస్టర్ కీ మాత్రమే అని అన్నారు. బహుజనుల సమస్యల పరిష్కారానికి, బహుజనుల వార్తలు ప్రసారం చేయడానికి ప్రతీ ఒక్క బహుజనుడికి మాస్టర్ కీ ఛానల్ ప్రతినిధి అందుబాటులో ఉంటాడని అన్నారు.

ఈ సందర్భంగా నూతన సంవత్సరం పురస్కరించుకొని కొన్ని తీర్మానాలను ప్రతిపాదించారు.

ఆ తీర్మానాల వివరాలిలా ఉన్నాయి...

1. బహుజన రాజ్యాధికారం సాధించుటె ఏకైక లక్ష్యంగా పది లక్షల మంది సభ్యుల మద్దతుతో ఒక కొత్త పార్టీని ఏర్పాటు చేయటం.
2. అంబేద్కర్ టీవీ ఛానల్ మద్దతుతో బహుజన నాయకుల ఆలోచనలు ,ఆశయాలను ప్రజలకు అందించి ప్రజాస్వామ్యాన్ని బతికించడం.

ఈ కార్యక్రమం లో పార్ట్ నేషనల్ కన్వీనర్ మరియు స్నేహ గ్రూప్ చైర్మన్ కటికల శివ భాగ్య రావు ,స్నేహ గ్రూప్ ఎండి కటికల క్రాంతికుమార్, సి డబ్ల్యూ సి మెంబర్స్ గుంజి నరసింహారావు, ప్రొఫెసర్ రవి ప్రసాద్ , రిటైర్డ్ జడ్జ మరియు పార్స్ లీగల్ ఇన్చార్జ్ మార్త రామదాసు, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్ ,దళిత రాజు, గంగయ్య ,ఓ నాగేశ్వరరావు, కుసుమ భోగరాజు , బురాన్ ప్రభాకర్, స్నేహ గ్రూప్ హెచ్ఆర్ పద్మాశర్మతో పాటుగా పలువురు పార్స్ ప్రతినిధులు, మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

# పెన్షన్లు.. నోటీసులు

విజయవాడ, :పీలో పెన్షన్లను తొలగిస్తున్నారంటూ ప్రచారం మొదలైంది. ఇది అధికారులు నుంచే ప్రారంభమైంది. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మాత్రమే అర్హులకు పెన్షన్‌ను అందిస్తామని అధికారులు చెబుతున్నారు. అందులో భాగంగా కొందరు నిబంధలకు విరుద్ధంగా ఉన్నారని అంటున్నారు. వారికి అధికారులు ఇటీవల నోటీసులు ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారం ఇప్పుడు ఏపీలో చర్చనీయాశంగా మారింది. మెదటి దశలో దాదాపుగా లక్ష మందికిపై నోటీసులు అందాయని అంటున్నారు. అనర్హులుగా గుర్తించిన పెన్షన్‌దారులను సచివాలయ అధికారులు పిలిచి నోటీసులు ఇస్తున్నారు. రెండు కాపీలు ఇచ్చి ఒకటి సంతకం చేసి రిటర్న్ తీసుకుంటున్నారు. మరొకటి పెన్షన్‌దారుడికి అందిస్తున్నారు.నోటీసులు ఇచ్చిన తరువాత సచివాలయ అధికారులు మరి కొన్ని మెలికలు కూడా పెడుతున్నారు. నోటీసులు ఇచ్చినట్లుగా సంతకంతో కూడిన లేఖను లబ్ధిదారుడి నుంచి తీసుకోవటంతోపాటుగా అవసరం అయిన ధృవ పత్రాలను కూడా తీసుకురవాలంటూ ఆదేశాలు ఇస్తున్నారు. దీంతో లబ్ధిదారుల గుండెల్లో గుబులు మొదలవుతుంది. తమకు పెన్షన్ రాదేమో అనే అనుమానంతో లబ్ధిదారులు ఆందోళననకు గురవుతున్నారు.ఇదే సమయంలో అధికారులు అడిగిన ధృవ పత్రాలను తీసుకువస్తే పెన్షన్ ఇస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అంటున్నారు. బాధితులు మాత్రం అధికారుల మాటలను ఎంత వరకు నమ్మాలో తెలియటం లేదని అంటున్నారు.పెన్షన్ దారులలకు ఇచ్చే ఆర్థిక సహయాన్ని రద్దు చేస్తున్నారంటూ ప్రచారం మొదలవటంతో రాజకీయం కూడా అందులో దూరిపోయింది. ఈ విషయంలపై ఏపీలోని ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని మండిపడుతున్నాయి. దశల వారీగా పెన్షన్ పెంచుతామని చెబుతున్న ప్రభుత్వం ఇప్పుడు లబ్ధిదారుల జాబితాలో కోత విధిస్తుందని ఆరోపిస్తున్నాయి. అనర్హులుగా చిత్రీకరించి పెన్షన్‌లో కొత విధించటంపై అన్ని పార్టీలు అభ్యంతరం చెబుతున్నాయి. ప్రభుత్వ అధికారులు ఇష్టానుసారంగా పెన్షన్‌దారులకు నోటీసులు ఇవ్వటంతో వారు ఆందోళనకు గురవుతున్నారని అంటున్నారు. ఇలాంటి చర్యలు వలన లబ్ధిదారుల్లో భయాందోళనలను రేకెత్తించేందుకు ప్రభుత్వం పరోక్షంగా అధికారులను వాడుకుంటుందని టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. దీని పై ఆందోళనకు సిద్ధం అవుతామని పార్టీలు హెచ్చరిస్తున్నాయి.

# అమ్మతనానికి మాయని మచ్చ

కడప, :14 ఏళ్ల క్రితం ఓ మహిళ... యువకుడిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరి అన్యోన్య దాంపత్యానికి ప్రతీకలుగా నలుగురు పిల్లలు కూడా పుట్టారు. అయితే కొన్నాళ్ల క్రితం నుంచి ఆమెకు భర్తపై ప్రేమ తగ్గిపోయింది. ఈ క్రమంలోనే మరో యువకుడి పరిచయం ప్రేమగా, వివాహేతర సంబంధంగా మారింది. దీంతో ఇద్దరూ కలిసి ఇద్దరు పిల్లలను తీసుకొని పారిపోయారు. ఓ ఇల్లు అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే బాబు చిన్నవాడు కావడం, రాత్రిళ్లు తరచుగా ఏడుస్తుండటంతో.. తమకు ఏకాంతంగా గడిపే సమయం దొరకట్లేదని పిల్లాడిపై కోపంగా ఉన్నారు. అయితే ఓరోజు బాబు మరింత ఏడ్వడంతో కోపం పట్టలేని ప్రయుడి బాబుని కొట్టి చంపేశాడు. ఆపై ఇంటి ఆవరణలోనే గుట్టు చప్పుడు కాకుండా పూడ్చి పెట్టేశారు. చివరకు పోలీసులకు చిక్కారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందిన మారుతి నాయక్ లారీ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. ఇతను 14 ఏళ్ల క్రితం బెంగళూరుకు చెందిన కవితను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు పుట్టారు. వీరి కొన్నేళ్లుగా ప్రొద్దుటూరులో నివాసం ఉంటూ ఇటీవలే ఖాజీపేటలోని చెమ్మళ్లపల్లెకు వచ్చి స్థిరపడ్డారు. లారీ డ్రైవర్‌గా పని చేసే మారుతి నాయక్ అదే వృత్తిలో ఉండే వినోద్ అనే యువకుడు పరిచయం అయ్యాడు. తరచుగా వినోద్ వీరి ఇంటికి వస్తుండటంతో... కవితకు కూడా అతడితో స్నేహం పెరిగింది. ఈ స్నేహమే.. ప్రేమ, వివాహేతర సంబంధంగా మారింది. ఈ క్రమంలోనే మూడు నెలల క్రితం వినోద్, కవితలు ఇద్దరు పిల్లలను తీసుకొని ఇంటి నుంచి పరారయ్యారు. కొద్ది రోజుల పాటు అక్కడక్కడా తిరుగుతూ.. మూడు నెలల క్రితం బద్వేలులోని రూపంరాం పేటలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని సహజీవనం చేస్తున్నారు.ఇద్దరు పిల్లలు, భార్య కనిపించకుండా పోవడంతో మారుతి నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. కవిత, వినోద్ బద్వేల్ లో ఉన్నట్లు తెలుసుకున్నారు. ఇదే విషయాన్ని భర్త మారుతి నాయక్ కు చెప్పగా.. తన సోదరితో కలిసి కవిత ఇంటికి వెళ్లారు. విషయం గుర్తించిన వినోద్ అక్కడి నుంచి పరారయ్యాడు. పిల్లలను తీసుకొని నువ్వెందుకు వచ్చావని భర్త ప్రశ్నించగా అసలు విషయం తెలిపింది. ఆపై పాప ఒక్కతే కనిపిస్తోంది.. బాబు ఎక్కడని ప్రశ్నించగా... కవిత పొంతన లేని సమాధానాలు చెప్పింది. దీంతో అనుమానం వచ్చిన మారుతి నాయక్ బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అర్బన్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. 15 రోజుల క్రితం బాబు రాత్రి పూట ఎక్కువగా ఏడ్వడంతో.. తమ ఏకాంతానికి అడ్డుగా వస్తున్నాడని భావించిన వినోద్ రెండేళ్ల బాలుడి విపరీతంగా కొట్టాడని పోలీసుల విచారణలో తెలిసింది. ఈ క్రమంలోనే బాలుడు దెబ్బలను తట్టుకోలేక చనిపోయాడని.. దీంతో ఇద్దరూ కలిసి గుట్టు చప్పుడు కాకుండా అద్దెకు ఉంటున్న ఇంటి ఆవరణలోని ఖాళీ స్థలంలో మృతదేహాన్ని పూడ్చి పెట్టినట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే కవితను అదుపులోకి తీసుకొని వినోద్ కోసం గాలిస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని వెలికి తీసి, బాలుడు ఎలా చనిపోయాడో తెలుసుకునే పనిలో పడ్డారు పోలీసులు.

# ఎమ్మెల్యేలకు ఇంటి సెగ

గుంటూరు, :వైనాట్ 175. వచ్చే ఎన్నికలకు సీఎం జగన్ నినాదం. మారుతున్న సమీకరణాలతో అమరావతి పరిధిలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు వైసీపీకి ప్రతిష్ఠాత్మకంగా మారాయి. అందులో మంగళగిరిలో టీడీపీ అధినేత చంద్రబాబు తనయుడు పోటీ ఖాయంగా కనిపిస్తోంది. అక్కడ వైసీపీ బీసీ కార్డుతో లోకేశ్ ను ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. మరో నియోజకవర్గం తాడికొండ. అక్కడ పరిస్థితి ఇప్పుడు వైసీపీ ముఖ్య నేతల కే సవాల్ గా మారుతోంది. కొంత కాలంగా తాడికొండ వైసీపీలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సొంత పార్టీ నేతల మధ్య విభేదాలు బయటకు వస్తున్నాయి. ఇప్పుడు ఏకంగా పార్టీ ఇంఛార్జ్ ల సమక్షంలో సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసనలు వినిపిస్తున్నాయి. అమరావతి పరిధిలోని తాడికొండ, తుళ్లూరు మండలాల వైసీపీ నేతలతో పార్టీ ముఖ్యులు సమావేశమయ్యారు. పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ గా ఉన్న రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పార్టీ నేతల నుంచి క్షేత్ర స్థాయి సమాచారం పైన ఆరా తీసారు. స్థానికంగా ఉన్న వైసీపీ నేతలు ఎమ్మెల్యే శ్రీదేవి పైన నిరసన వ్యక్తం చేసారు. ఆ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడే ప్రయత్నం చేయగా కొందరు వ్యతిరేక నినాదాలు చేసారు. మాట్లాడుతుంటే అడ్డుకున్నారు. మరి కొందరు ఎమ్మెల్యేకు మద్దతుగా నిలిచారు. కొద్ది రోజుల క్రితమే నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన కత్తెర సురేష్ తాడికొండ లో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసారు. సురేష్ ను ఎమ్మెల్యే శ్రీదేవి మద్దతు దారులు అడ్డుకున్నారు. రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.గతంలో ఎమ్మెల్యే డొక్క మాణిక్య వరప్రసాద్ ను తాడికొండ సమన్వయకర్తగా నియమించిన సమయంలోనూ ఎమ్మెల్యే వర్గీయుల నుంచి నిరసనలు వ్యక్తం అయ్యాయి. కొద్ది రోజుల పాటుగా డొక్కకు నియోకవర్గ సమన్వయకర్త బాధ్యతలు అప్పగించటం పైన నిరసనలు కొనసాగించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జలతో ఎమ్మెల్యే శ్రీదేవి సమావేశం తరువాత నిరసనలు నిలిచిపోయాయి. అయితే, తాజాగా గడప గడపకు ప్రభుత్వం వర్క్ షాప్ నిర్వహించిన ముఖ్యమంత్రి ఎమ్మెల్యేల పని తీరు గురించి ప్రస్తావించారు. వెనుక బడిన వారి పేర్లను ప్రస్తావించారు. ఆ జాబితాలో తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి ఉన్నారు. మార్చి లోగా పని తీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఇప్పుడు తాడికొండలో సొంత పార్టీ కేడర్ లోనే నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అమరావతి పరిధిలో నియోజకవర్గాలు ప్రతిష్ఠాత్మకంగా మారిన వేళ..తాడికొండలో ఇప్పుడు వైసీపీ ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది చూడాలి.

## చెట్టుని ఢీ కొట్టిన తూపాన్ వాహనం ఒకరిమృతి



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రజా పాలన ప్రతినిధి :ఏర్పడి మండలం పంగురు దగ్గర ఉదయం ఏడు గంటల సమయంలో మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాకు సంబంధించిన ఏడుగురు వ్యక్తులతో తిరుమలకు దైవ దర్శనానికి తుఫాన్ వాహనంలో వస్తున్న వీరు ఈరోజు ఉదయం ఏడు గంటల సమయంలో పంగురు దగ్గర వాహనం అదుపుతప్పి చెట్టుని ఢీ కొట్టారు ఈ ప్రమాదంలో తేజస్ అనేవి వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందడం జరిగింది మిగిలిన 6 మందికి మరొకరి పరిస్థితి విసమంగాఉంది అక్కడ ఉన్న స్థానికులు ఏర్పేడు పోలీస్ వారికి సమచారం అందించారు పోలీస్ వారు వచ్చి క్షత్రగాత్రులను తిరుపతి రుయా హాస్పిటల్ కి పంపించడం జరిగింది

## మున్సిపల్ కాలనీ యూత్ క్రికెట్ కప్ విజేత రాజా వారియర్స్



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపల్ కాలనీ యూత్ నిర్వహించిన క్రిస్మస్, నూతన సంవత్సర క్రికెట్ టోర్నమెంట్ విజేతగా రాజా వారియర్స్ నిలిచింది.రన్నర్ గా జి.ఆర్.లెవెన్స్ నిలిచింది. వజ్రనాథ్ ఆధ్వర్యంలో వారంరోజుల పాటు ఉత్సాహంగా ఈ టోర్నమెంట్ జరిగింది. బహుమతి ప్రదానోత్సవం శనివారం రాత్రి మున్సిపల్ కాలనీ పార్కులో నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన రాజమహేంద్రి మహిళా కళాశాల చైర్మన్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు.విన్నర్ రాజా వారియర్స్ జట్టుకు రూ.10 వేలు నగదు బహుమతి, ట్రోఫీ అందచేశారు.రన్నర్ జట్టు జి.ఆర్.లెవెన్స్ జట్టుకు రూ.5 వేలు నగదు అందచేశారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రి స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి నెలా ఇక్కడ ఒక టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, ఇక్కడ ఆడిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో బాబా తాజుద్దీన్,నామన వాసు, సుబ్బరాజు,అబిద్,వజీర్ సమద్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాక్సింగ్ బెల్ట్ పోటీల్లో పల్నాడు జిల్లాకి ఫస్ట్ డిగ్రీ



ప్రజాపాలన ప్రతినిధి( జనవరి1)పల్నాడు జిల్లా: ఈనెల 25న హైదరాబాదులో ఎల్ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి బాక్సింగ్ బెల్ట్ టెస్ట్ లో పల్నాడు జిల్లాకు ఫస్ట్ డిగ్రీ లభించింది. పల్నాడు జిల్లా కిక్ బాక్సింగ్ బెల్ట్ అసోసియేషన్ కార్యదర్శి గంటెనపాటి అఖిల్ (ఇశ్రాయల్) ఈ టెస్ట్ లో పాల్గొని బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డిగ్రీ సాధించారు. ఈ సందర్భంగా అఖిల్ కు కిక్ బాక్సింగ్ బెల్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ కె అగర్వాల్, తెలంగాణకు చెందిన రామాంజనేయులు, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు టి దుర్గ, కార్యదర్శి శామ్యూల్ రాజు, టెక్నికల్ ఇంచార్జ్ నారాయణరావు తదితరులు అభినందించారు.

## జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.



పల్నాడు జిల్లా . నరసరావుపేట. జనవరి 1. (ప్రజాపాలన ప్రతినిధి): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జై భీమ్ భారత్ పార్టీ నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి గోదా జాన్ పాల్ నివాసం వద్ద నూతన సంవత్సర కేకును కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలు విచ్చేసి నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని ఆ యొక్క జై భీమ్ భారత్ పార్టీ కేకు కట్ చేయడం జరిగింది. ప్రారంభంలో దైవ సేవకులు కురవడి దానియేలు ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా లిజై భీమ్ భారత్ పార్టీ నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి గోదా జాన్ పాల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలంతా ఈ ఒక్క నూతన సంవత్సరంలో అష్టైశ్వర్యాలతో సుఖంగా జీవించాలని చెడు వ్యసనాలకు బానిసలై చిన్న బెన్నమవుతున్న కుటుంబాలు లో మార్పు రావాలని తమ తమ బిడ్డలను మంచిగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా తల్లిదండ్రులు ఉండాలని ఈ ప్రాంతంలో ఎటువంటి సమస్య ఉన్న జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ప్రజలకు అండదండలుగా ఉంటుందని మరొకసారి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .

# ఘనంగా భీమా కోరేగావ్ విజయ దివస్

### బహుజన్ సమాజ్ పార్టీ మరియు ప్రజా సంఘాలు





రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: బహుజన సమాజ్ పార్టీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భీమాకొరేగావ్ విజయ, దివను రాజమండ్రి గోకవరం బస్ స్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పూలు చల్లుకుంటూ, స్వీట్స్ పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తంచేసి జయ జయ ధ్వనులులతో మహర్ వీరులకు నివాళులు అర్పించారు.1818 జనవరి 1వ తేదీన ఈస్ట్ ఇండియా కంపెనీలోని (బ్రిటీష్) 500 మంది మహర్ సైన్యానికి 28000 పీష్వా (బ్రాహ్మణ) ఛాజీరావు-2 మరాటా సైన్యానికి పూనా జిల్లాలోని భీమాకొరేగావ్ గ్రామం వద్ద జరిగిన భీకర యుద్ధంలో 500 మంది మహర్ వీరులలో 270 మంది ప్రాణాలు అర్పించి 28000 పీష్వా భాజీరావు-2 సైన్యాన్ని పీకలు కోసి భీమా నదిలో రక్తపుటేరులు పారించి విజయాన్ని సాధించారు. ఈ విజయానికి 270 మహర్ వీరుల ప్రాణార్పణకు చిహ్నంగా ఈస్ట్ ఇండియా కంపెనీ విజయ స్థూపాన్ని నిర్మించారు. డా? బి.ఆర్. అంబేద్కర్ మరుగున పడిన ఈ మహర్ వీరుల మహాచరిత్రను బయటకు తీసి అప్పటి నుండి ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన ఎస్సీ ఎస్టీలు భీమా కొరేగావ్ విజయోత్సవ దినాన్ని ఊరువాడలా పండగలా జరుపుకోవాలని ఇచ్చిన పిలుపుననుసరించి దేశమంతా ఎస్సీ, ఎస్టీలు పండగలా జరుపుకుంటున్నారు.1674లో ఛత్రపతి శివాజీ మహర్ వీరులను తన సైన్యంలో చేర్చుకుని వారి శౌర్య, పరాక్రమంతో మహమ్మదీయులను బెదిరించి తరిమికొట్టి మరాటా సామ్రాజ్యాన్ని స్థాపించారు. శివాజీ తదనంతరం బలమైన రాజైనటువంటి సాహుమహరాజ్ తరువాత బలహీనమైన శివాజీ వారసులు రాజ్యానికి రావడంతో శివాజీ కొలువులో ప్రధానమంత్రులుగా విధులు నిర్వహించిన పీష్వా బ్రాహ్మణులు శివాజీ వారసులను తుదిముట్టించి. శివాజీ సామ్రాజ్యాన్ని ఆక్రమంచుకుని మహర్లను వివక్షతతో శైన్యం నుండి తీసివేసి వారిని అనేక అధికారం అందతో చిత్రహింసలకు గురిచేసినారు. తదనంతరం మహర్లు బ్రిటీష్ శైన్యంలో చేరి బ్రిటీష్ వారి తరపున కోసి పగ తీర్చుకుని పీష్వాబ్రాహ్మణులకు వ్యతిరేకంగా ఈ యుద్ధంచేసి 28000 పీష్వా సైనికుల పీకలు ఎస్సీల శైర్య పరాక్రమాలను ప్రపంచానికి తెలియజేసిన యుద్ధం అని బహుజన సమాజ్ పార్టీ రాజమండ్రి. ఇన్చార్జ్ జనకపట్ల రాంబాబు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బహుజనసమాజ్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు తూర్పు గోదావరి జిల్లా ప్రెసిడెంట్ పట్నాల విజయకుమార్, తూర్పు గోదావరి జిల్లా ఇన్చార్జ్ పడమట గణేశ్వరరావు, సోషల్ వర్కర్ సక్కా వెంకటరత్నరాజు, కుల నిర్మూల పోరాట సమితి జిల్లా ప్రెసిడెంట్ కోనాల లాజర్, ఎఐకెఎండె నాయకులు ఆకుల వెంకట రమణ, బహుజన సమాజ్ పార్టీ అర్బన్ ఇన్చార్జ్ (2) గెద్దం నెల్సన్బాబు, ఎస్.సి. ఎస్.టి. మానిటరింగ్ కమిటి మెంబర్ బద్దె జార్జ్ ఆంథోని, సిహెచ్. సుబ్బారావు (బిఎస్ఎ ఎల్), మర్రి బాట్టి, సానబోయిన రామారావు, ఉద్యోగ సంఘం నాయకులు పాము బాబూరావు, ఉసురుమర్తి రాంబాబు, ఎఐకెఎంఎస్ నాయకులు ఆనిపల్లి సత్తిబాబు, దారా ఏసురత్నం, అర్థాల కుమార్ బాబు, ముంగమూరి చినబాబు, బిఎస్పీ రాజమండ్రి రూరల్ నాయకులు దమ్ము కృష్ణంరాజు, పి. పోతురాజు, తాళ్ళూరి ప్రభాకర్, సోదాలత్తుల విజయ్ కుమార్, గొల్లపల్లి మనోహర్, బిఎస్పి అర్బన్ నాయకులు మొర్త మోహనకృష్ణ, మహ్మద్ , యాళ్ళ రవికుమార్, కొత్తపల్లి శేఖర్, బిఎస్పీ 1వ వార్డు ఇన్చార్జ్ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరు మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

జి.కొండూరు:(జనవరి 01,ప్రజాపాలన రిపోర్టర్ ):పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అన్ని వర్గాల ప్రజలు న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జి.కొండూరు మండలంలో అనేక ప్రార్ధనా మందిరాల్లో నూతన సంవత్సర సందర్భంగా ప్రార్ధనా మందిరాలను రంగులతో అలంకరించి లైటింగ్ కాంతుల మధ్య భక్తులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అలాగే మండలంలో అనేక దేవాలయాల్లో హిందువులు అన్ని వర్గాల ప్రజలు ఉదయమునే స్థానమును ఆచరించి,నూతన వస్త్రములు ధరించి,పిల్లలతో కుటుంబ సభ్యుల సమేతంగా దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే మండల కేంద్రమైన జి.కొండూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై ధర్మరాజు నూతన సంవత్సర వేడుకలను తన సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించగా,అలాగే జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనంత శ్రీ కళ్యాణి తన సిబ్బందితో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించగా,అలాగే మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో రాధిక పలువురు అధికారులు,అలాగే అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో,పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఎమ్మెల్యే వసంతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచులు




జి.కొండూరు:(జనవరి 01,ప్రజాపాలన రిపోర్టర్ ):జి.కొండూరు మండల పరిధిలోని గంగినేని పాలెం సర్పంచ్ పిల్లి రామారావు,తెల్లదేవరపాడు గ్రామ సర్పంచ్ అలాగే పలువురు వైకాపా నేతల బృందం నూతన సంవత్సర సందర్భంగా,ఆదివారం ఉదయం మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ని కలిసి కేక్ ని చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ,ఈ నూతన సంవత్సరం ప్రజా,ప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు సుఖ ఆరోగ్య సౌభాగ్యాలతో ఉండాలని కోరారు. అలాగే సర్పంచులు గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను,ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి గడపగడపకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు పిల్లి ప్రసాదు,తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి నేతలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, విభిన్న ప్రతిభావంతుల టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పూదోట సునీల్ లు నూతన సంవత్సరం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 సంవత్సరం పల్నాడు జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అలాగే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటానికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కడియాల లలిత్, కొట్టా కిరణ్, కనుమూరి లక్ష్మి, దాసరి ఉదయ శ్రీ, మల్లవరపు జోసఫ్ అనీల్, అలీ భాష, శ్రీ రామినేని ప్రసాద్, ఆంజనేయులు, రఫీ, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కొరకు పోరాడండి ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పిలుపు



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆటోమొబైల్ ఇండస్ట్రియల్ అండ్ మెకానికల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు జనరల్ బాడీ సమావేశం ఐఎఫ్టియు నాయకులు నందూరి సతీష్ అధ్యక్షతన రాజమహేంద్రవరం బాబాసాహెబ్ అంబేద్కర్ మొమెరియల్ లైబ్రరీలో జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించడమైంది యూనియన్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆటోమొబైల్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ అండ్ మెకానికల్ వర్కర్స్ యూనియన్ గా పేరు పెట్టడం ఏకగ్రీవంగా ఆమోదించడం అయింది ఈ యూనియన్ కు అధ్యక్షులుగా నెమలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నందూరి సతీష్, చల్ల ఆదినారాయణ జనరల్ సెక్రెటరీగా కాగాటి జోజి సహాయకార్యదర్శిగా సబ్బం శ్రీహరి జమ్ము నవీన్ కోశాధికారిగా మేడపాటి ప్రసాద్ రావు ఎన్నుకోవడం జరిగింది అలాగే 8 మందికార్యవర్గ సభ్యుల తో కమిటీ ఏర్పాటుకు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం అయినది. యూనియన్ జమ ఖర్చులు బ్యాంకులో వేయుటకు కోశాధికారికి సెక్రెటరీ కి అధికారమిస్తూ ఆమోదించడమైనది ఈ యూనియన్ దివాన్ చెరువు,లాలాచెరువు, ధవలేశ్వరం, మోరంపూడి చైత్ర ఏరియాలో పనిచేస్తూ కార్మికులను చేర్చుకొనుటకు ఆమోదించడం జరిగింది.ఈ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అనుబంధంచేయడం జరిగింది. ఈ సమావేశానికి ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ హక్కుల కొరకు రాజీలేని పోరాటం చేయుటకు కార్మికులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎ.వి రమణ, నాయకులు నందూరి సతీష్ యూనియన్ అధ్యక్షులు నామాల శ్రీనివాస్ కార్యదర్శి కాకాటి జోజి మాట్లాడారు.




ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 02, జనవరి 2023

# సైన్స్ ఆవిష్కరణలపై ప్రచారమేది !

ఈ ఏడాది సైన్స్ పరిశోధనలలో ఎవరికి నోబెల్ బహుమతి వచ్చిందని అడిగితే...చాలా చోట్ల విద్యార్థులతో పాటు, అనేక మంది ఉపాధ్యాయులు కూడా సరైన సమాధానం చెప్పలేని పరిస్థితి కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం సైన్స్ ఆవిష్కరణల గురించి వివిధ మాధ్యమాలు పెద్ద ఎత్తున ప్రచారం చేయకపోవడమే. సినిమాలు, ఆటలు, రాజకీయాల గురించే ప్రసార మాధ్యమాలు ఎక్కువగా చర్చలు పెడుతుంటాయి. సాధారణ ప్రేక్షకులను అలరించే విధంగా వీరు కార్యక్రమాలు రూపొందిస్తుంటారు. సమాజంలో ఇటువంటి పరిస్థితులు నెలకొన్నపుడు విద్యార్థులకు సైన్స్ ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంచడానికి సైన్స్‌వాదులు కృషి చేయాలి. ఇటీవల కొన్ని ఆవిష్కరణలను చూస్తే...బ్రిటన్ కు చెందిన ఇంజినీర్ ఆర్ట్స్ అనే సంస్థ అమెకా పేరుతో ఒక చురుకైన హ్యూమనాయిడ్ రోబోను తయారు చేసింది. ఇది అచ్చం మనిషిలానే స్పందిస్తుంది. నవ్వుతుంది. బాధపడుతుంది. కృత్రిమ మేధో రంగంలో ఇదొక ముందడుగుగా చెప్పవచ్చు. నాసా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా అంగారక గ్రహంపై చాలా ఏళ్లుగా పరిశోధనలు సాగిస్తోంది. ఇందుకోసం రెండు రకాల రోవర్లను పంపింది. ఈ క్రమంలో నాలుగేళ్ల కిందట పంపిన ఇన్‌సైట్ ల్యాండర్ అనేక కొత్త విషయాలను సేకరించి భూమికి పంపింది. అయితే, ఈ మిషన్ త్వరలో తన పని తీరుకు ముగింపు పలుకుతోంది. అంగారక గ్రహంపై భూ ప్రకంపనలు, వాటి తీరుపై అధ్యయనానికి దీనిని నాసా ప్రయోగించడం చెప్పుకోదగ్గ అంశం. అంగారక గ్రహంపై భూకంప కార్యకలాపాల అధ్యయనం చేయడం దాని పరిశోధనలలో ఒకటి. అరుణ గ్రహంపై దిగినప్పటి నుంచి 1,300 కంటే ఎక్కువ భూకంపాల డేటాను సేకరించింది. అక్టోబర్ 2022లో ఇన్‌సైట్ 16-39 అడుగుల ఎత్తులో ఉన్న ఉల్క గ్రహాన్ని ఢకొన్న తర్వాత రిక్టర్ స్కేల్‌పై 4 తీవ్రతతో భూకంపాన్ని గుర్తించింది. భూమి కంటే మార్స్ మాంటిల్‌లో ఎక్కువ ఇనుము ఉందని ఇన్‌సైట్ పంపిన సమాచారంతో పరిశోధకులు ఇటీవల కనుగొన్నారు. నాసా ప్రకారం అంగారక గ్రహం అంతర్గత నిర్మాణాన్ని అధ్యయనం చేయడం వల్ల అంతర్గత సౌర వ్యవస్థలో రాతి గ్రహాలు ఎలా ఏర్పడ్డాయో సమాధానం లభిస్తుంది. 'రాతి గ్రహాల నిర్మాణం, పరిణామాన్ని అధ్యయనం చేయడానికి ఇది సరైన ప్రయోగశాల' అని తెలిపింది. తాజాగా 30 ఏళ్ల కిందట భద్రపరిచిన పిండం సాయంతో కవలలకు జన్మనిచ్చి గత రికార్డును అమెరికా జంట అధిగమించింది. ఒరేగాన్ రాష్ట్రానికి చెందిన రేచెల్ రిడ్జ్‌వే, ఫిలిప్ రిడ్జ్‌వే దంపతులకు అక్టోబరు 31న కవలలు జన్మించారు. వీరిలో ఒకరు పాప, ఇంకొకరు బాబు. ఈ కవలలకు లిడియా, తిమోతీ రిడ్జ్‌వే అనే పేర్లు పెట్టారు. నేషనల్ ఎంబ్రియో డొనేషన్ సెంటర్ (అమెరికా) ప్రకారం...లిడియా, తిమోతీ రిడ్జ్‌వే అనే కవలలు సుదీర్ఘకాలం భద్రపరిచిన పిండాలతో జన్మించారు. పుట్టినప్పుడు పాప లిడియా 5 పౌండ్ల 11 ఔన్సులు (2.5 కిలోలు), బాబు తిమోతీ 6 పౌండ్లు 7 ఔన్సులు (2.92 కిలోలు) బరువు ఉన్నారు. జీవ శాస్త్రంలో దీనిని ఒక గొప్ప విషయంగా చెప్పవచ్చు. ఇవే కాకుండా రంగులు మార్చే కారును, మడతపెట్టుకోవడానికి వీలుగా వుండే ల్యాపీని, శరీరంపై ఎటువంటి చిన్న కోత లేకుండా అంగుళం చిప్‌తో అల్ట్రా సౌండ్ పరీక్షలు చేయడం, ఉప్పు నీటితో వెలిగే వాటర్ లైట్ వంటి ఆవిష్కరణలు 2022లో సాధ్యం అయ్యాయి. అలాగే ప్రముఖ శాస్త్రవేత్త స్వాంటే పాబోకి 2022కు గాను నోబెల్ పురస్కారం దక్కింది. ఫిజియాలజీలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అత్యున్నత పురస్కారం లభించింది. అంతరించిపోయిన ఆదిమానవుల జీనోమ్స్, మానవ పరిణామ క్రమంపై ఆయన చేసిన పరిశోధనలకు ఈ అవార్డు వరించింది. శాస్త్రరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే నోబెల్ పురస్కార గ్రహీత 10 మిలియన్ల స్వీడిష్ క్రోన్స్ అందుకున్నారు. ఆయన జీనోమ్ సీక్వెన్స్‌పై విస్తృత స్థాయిలో పరిశోధనలు చేశారు. ఇక మన దేశంలో క్రమంగా సైన్స్ పరిశోధనలకు నిధుల కేటాయింపు తగ్గుతున్నది. టీవీల్లో కూడా ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రం జోరుగా ప్రసారం అవుతున్నాయి. మత ప్రబోధకులకు లభించిన గౌరవం సైంటిస్టులకు రావడం లేదు. పైగా సైన్సు ప్రచారకులపై దాడులు జరుగుతున్నాయి. ఒకవైపు అంతరిక్షంలో ఇస్రో సంస్థ సాధించిన విజయాలు ఊరట కల్గిస్తున్నా, నూతన ఆవిష్కరణల విషయంలో మనమింకా వెనుకబడే ఉన్నాం. ఈ స్థితిని మనం అధిగమించాలంటే సైన్స్ ఆవిష్కరణలపై మరింత ప్రచారం జరగాలి. విద్యాలయాల్లో సొంతంగా సైన్స్ ప్రయోగాలు చేసే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలి. విశ్వవిద్యాలయాల్లో సైన్స్ పరిశోధనలకు ప్రాముఖ్యతనివ్వాలి. సైన్స్ పరిశోధన సంస్థలకు ప్రభుత్వాలు అధిక నిధులు మంజూరు చేయాలి. జన విజ్ఞాన వేదిక వంటి సైన్స్ ప్రచార సంస్థలు మరింత బలోపేతం కావాలి. అప్పుడే ఆవిష్కరణల విషయంలో మనం స్వయంప్రతిపత్తి సాధించగల్గుతాం.

# మౌనం శరణం మమ

నూతన సంవత్సర శుభోదయాన, ఈ పవిత్ర ప్రజాస్వామ్యంలోని బహుళ ప్రజానీకానికి, వెరసి నా యొక్క ఈ చిన్ని వ్యాసమును చదవనున్న విశేష పాఠకోత్తములకు నా విన్నపము ఏమనగా.....ఈ వ్యాసంలో ఉటంకించిన ఏ ప్రముఖులతోనూ ఈ వ్యాసరచయితకు ఎట్టి బంధుత్వమూ లేదు. ఈ వ్యాసంలో పేర్కొన్న ఏ నేతకూ, వ్యాసరచయితకూ ఎట్టి సంబంధం లేదు. ఈ వ్యాసంలో వెల్లడించిన ఏ అభిప్రాయానికీ ఈ వ్యాస రచయితకూ సంబంధం లేదు. తత్ఫలితంగా చెప్పునది ఏమనగా, ఈ వ్యాసం వల్ల ఎవరి మనోభావాలు దెబ్బతిన్నా, ఈ వ్యాసరచయితకు ఆ మనసులతో, ఆ భావాలతో ఎట్టి సంబంధం లేదు. యథేచ్ఛగా ఏవైనా దెబ్బతినవచ్చునని సారాంశం.

ఇంతకూ నేటి విషయమేమనగా (ఎంతగా ఈ వ్యాసరచయితకు సంబంధం లేనప్పటికీ), కొత్త సంవత్సరంలో భారతీయులంతా తిరిగి తమ మూలాల్లోకి వెళ్లి, మునీశ్వరులు అగుట.. ముని అంటే ఏమన్న మాట? మౌనంగా ఉండేవాడు.

ఇది ఋషులు/మునులు/తపస్వులు పుట్టిన దేశం. మనకు అన్ని పర్యాయపదాలు వద్దు. ప్రస్తుతానికి ముని చాలు. పదివేలకోట్ల సంవత్సరాలు ఒంటికాలిపై నిలబడి, కళ్లూ, నోరూ మూసుకుని తపస్సులు చేసిన జాతి మనది. ముని అంటే నోరు మూసుకునివుండేవాడు. అంటే తిండికి కూడా నోరు తెరవనివాడు. గోపీచంద్ గారి అసమర్థుడికి శివుడు 'ఆకలే వెయ్యని' వరం ఇస్తానంటాడు. శివుడి వరం ఏమంత గొప్పది కాదు. మన మునులు ఎప్పుడో ఆకలిని జయించేశారు. ఇక మన వంతు. అంతే. అలా మనమందరం మునులమై, మన దేశభక్తిని చాటుకోడానికి ఇదే తరుణం. దేశభక్తుడంటే యుద్ధాల్లో మరణించేవాడు మాత్రమే కాదుబీ జనగణమన ఎక్కడ వినిపించినా లేని నించునే వాడు మాత్రమే కాదు. ప్రధానమంత్రిని విమర్శిస్తే దేశద్రోహం చేసినట్టే అని భావించే వాడు మాత్రమే కాదు. ఈ దేశం మాకు అన్నం పెట్టాలని అడగనివాడు కూడా. 'తిండి కలిగిన కండ కలదోయ్' అన్న కవిని అజ్ఞానిగా ప్రకటించి, అన్నం అక్కర్లేదనే వాడే దేశభక్తుడు. అన్నం అడిగి దేశద్రోహులనిపించుకోవడం మంచిదా? లేక? అన్నం అడక్కుండా దేశభక్తులనిపించుకోవడం మంచిదా?






కనక, ఎలా చూసినా, మన మునుల బాటే మనకు ఆదర్శం. మునుల దాకా ఎందుకు? మనకు బాగా తెలిసిన మన పురాణపురుషులు కూడా మౌనంగా ఉండండ్రా అని చెప్పారు. మన్మథుడు 'స్టింగ్ ఆపరేటర్'లా చాటుగా నించుని పుష్పబాణాలేస్తూంటే పరమశివుడికి కోపం వచ్చింది. కానీ ఏం చేశాడు? అరిచాడా? అసలు నోరు తెరిచాడా? మౌనంగా మూడోకన్ను తెరిచాడంతే. శిశుపాలుడు అర్ణబ్ రాయ్‌లా నోరు పారేసుకుంటూంటే కృష్ణుడు ఏం చేశాడు? అరిచాడా? మౌనంగా చక్రాన్ని విసిరేసాడంతే. సభాపర్వంలో దుర్యోధన, దుశ్శాసన కర్ణ, శకునులు విర్రవీగిపోతూంటె ధర్మరాజు ఏం చేసాడు? తిరిగి తిట్టాడా? తలవంచుకుని గుటకలు మింగాడంతే. అదే కృష్ణుడు. మౌనం విలువ మరిచిపోయి టీవీ యాంకర్‌లా అదే పనిగా మాట్లాడాడు ఒకేసారి. అప్పటినుంచి అదే విషయం యుగాల తరబడి చెబుతూనే ఉండాల్సివస్తుందని చాలా ఆలస్యంగా గ్రహించాడు. తను చెప్పకపోతే, ప్రతి అయిదేళ్ల బాలుడి నుంచి 80 ఏళ్ల ప్రవక్తల వరకూ అందరూ ఆ చిట్టా విప్పుతూనే ఉంటారని ఊహించలేదు పాపం. అలా గీతోపదేశం చేసే బదులు అర్జునుడికి మౌనంగా చక్రం చూపించి, కళ్ళెగరేసి, ఆపై ఉరిమి చూసివుంటే, కంగారుపడి, గాండీవం పట్టుకుని యుద్ధ భూమిలోకి పరిగెట్టేవాడు కదా! ప్చ్. తోచలేదు కృష్ణుడికి. హిందూ ధర్మాన్ని, సనాతన సంప్రదాయాన్నీ పునరుజ్జీవింపజేసుకుంటున్న ఈ తరుణంలో మనమందరం మౌనానికి పునరంకితం కావాలని నేను చెప్పడం కాదు. నేటి యువతకు శంఖుతీర్థం కావాలంటే ఇదిగో విదేశీయులు చెప్పినవి....'మౌనం స్త్రీలకు అలంకారమన్నాడు' సోక్రటీస్. ఈ యేడాది 'ధన్ తే రన్' లేదోచ్. ఆడవాళ్ళందరూ నోరు మూసుకుంటే చాలు - అందంగా కనిపిస్తారు. 'సంభాషణల్లోకెల్ల గొప్పది మౌనం' అన్నాడు సిసిరో- ఈ యేడాది విడాకుల్లేవు. పార్టీ ఫిరాయింపులు లేవు. ఫోన్ల టాపింగులు అవసరం లేదు. రాజకీయ నాయకులు ఇంటర్వ్యూలలో సందర్భోచిత మునులు. తమకు ఇష్టం లేని ప్రశ్నకు/ అంటే దబాయించలేనిదానికి మౌనంబీ లేదా 'ఆవు పాఠం'లాగా అన్ని ప్రశ్నలకూ ఒకే సమాధానం. 'మౌనమనగా అన్ని ప్రశ్నలకూ ఒకే సమాధానం' అనే కొత్త నిర్వచనాన్ని అందించిన ఘనులు మన నేతలు. 'ఒక్కోసారి మౌనమే అతి తీవ్రమైన విమర్శ అవుతుంది' అన్నాడు మరో ఆయన. తెలంగాణలో మన కచంరాగారికీ, కతారాగారికీ, బంసంగారికీ, రేరెగారికీ, ఆంధ్రలో జమోగారికీ, చంబా గారికీ, పక గారికీ.. ఇంకా అఖిలాండకోటి బ్రహ్మాండ రాజకీయ నాయకులెవ్వరికీ ఈ యేడాది థ్రోట్ ఇన్‌ఫెక్షన్ రాదోచ్! 'మాటలు రజతమైతే, మౌనం స్వర్ణం' అన్నాడు థామస్ కార్లయిల్. ఒలింపిక్స్‌లో ఈ పోటీని పెట్టడానికి ఇప్పటినుంచి కృషి చెయ్యవలె. అయిదు స్వర్ణాలు, ఏడు రజతాలకే అలెగ్జాడర్ ది గ్రేట్ లా విర్రవీగే మనం వచ్చే ఒలింపిక్స్‌లో చైనా, అమెరికాలను చివరి బెంచీలోకి నెట్టేసి మరో స్వర్ణాన్ని ఖాయం చేసుకోడానికి ఇదే తరుణం! ఒకవేళ చైనా (ఎంతైనా బుద్ధ దేశంకదా) ఈ లోగా మౌనంతో మాటలు తయారు చేసేస్తే, మనకు కనీసం మరో రజతం ఖాయం. 'మాట్లాడేకొద్దీ అజ్ఞానం బయటపెట్టుకుంటామంతే ' అన్నాడు మరో మేధావి. ఆ రహస్యం నమోకి తెలుసు కనకే ఆయన 'అంతెత్తున' ఉన్నాడు. దేశంలో కొంపలు ఆరిపోయినా, జనం గగ్గోలు పెట్టినా మహామౌనిలా ఉండే ఆయన మన ఒంటికాలి తపస్వులకు అసలైన వారసుడు. కాకపోతే ఆయనది సెలెక్టివ్ మౌనం. రేడియో మైకు ఇవ్వండి. ఇక ఆయన మనసులోమాటల ప్రవాహానికి అంతే లేదు. మనసులో మాట మనసులో ఉండాలిగానీ బయట ఎందుకు? అన్నారనుకోండి. ఇకపై మీరు కటకటాలసౌధంలో మనసుతో మౌనముచ్చట్లు పెట్టుకోవాల్సిందే. 'మౌనం మనల్ని ఎప్పటికీ వంచించని అత్యుత్తమ మిత్రుడు' అన్నాడు మరో మహానుభావుడు. ఇక మనం వాట్సాప్ బృందాలు, ఫేస్‌బుక్ గుంపులు పెట్టుకోనక్కర్లా. మన అత్యుత్తమ మిత్రుడితో ఎంత సేపు మాట్లాడుకున్నా అడిగేవాడు లేడు. మనం ఏం మాట్లాడినా, వాడు లైకులే కొడతాడు. మౌనమే మిత్రుడైతే, మనం ఏమన్నా ఖండించేవాడు ఉండడు. 'నీ మౌనాన్ని అర్థం చేసుకోలేనివాడు నీ మాటల్ని కూడ అర్థం చేసుకోలేడు' అన్న వ్యక్తి చాలా గొప్పవాడు. అవినీతి ఆరోపణలు పేరిట సిబిఐ వారు పడే పాట్లు చూడండి. పొద్దన్నే తొమ్మిది గంటలనుంచీ సాయంత్రం ఏడు వరకూ ప్రశ్నలడిగినా ఆరోపితులు పెదవి విప్పరు. వారి మౌనం చాలా గొప్పది. దాన్ని అర్థం చేసుకోలేని సదరు సిబిఐ వారిని చూసి జాలిపడి, పోన్లే పాపమని తాము నోరు తెరిస్తే మాత్రం అర్థం చేసుకుంటారా? ప్చ్. అందుకే 'ఈ మౌనం ఈ బిడియం, ఇదేలే ఇదేలే మన కానుకా' అని (మౌనంగానే సుమా) పాడుకుంటారు. ఇంతసేపు ఆలోచించాక మనకు ఏం తేలింది? ఎవరు నిజమైన మునులు? రాజకీయనాయకులు, ప్రభుత్వాధినేతలు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు. చూశారా? భారతదేశ ఔన్నత్యానికి ఏమీ ఢోకా లేదు. ఇక్కడ రోజుకో ముని పుట్టుకొస్తాడు. కాకపోతే 'మునులు పుట్టరుబీ మునులుగ? చేయబడతారు'. కనక మనమందరం అర్హులమే. ప్రయత్నించడమే తరువాయి. అదే నూతన సంవత్సర ఆశయం.

కొసమెరుపు: ఇటీవల తెలుగు వాళ్లు 'తెలుగు భాషో, తెలుగు బాషో' అని గోల పెడుతున్నారు. వారికి అర్థం కానిదేమిటంటే, ఎవరైనా మౌనంగా ఉన్నారంటే, తెలుగు మాట్లాడుతున్నారన్నమాట. 'మౌనమె నీ భాష ఓ మూగమనసా' అన్నాడు ఆత్రేయ. మనం దాన్ని యథాక్షరంగా స్వీకరించాలి. అంటే తెలుగు మాట్లాడవలసివచ్చినపుడు మౌనంగా ఉంటాం. తెలుగు భాషంటే మౌనం అని కదా అన్నాడు ఆ మహాకవి!

# సబ్‌ప్లాన్ అవశ్యం

సమాజంలో అణగారిన తరగతులైన షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికా వ్యయంలో ప్రత్యేక కేటాయింపుగా వున్న సబ్‌ప్లాన్ విధానాన్ని కొనసాగించడం అవశ్యం. కేంద్ర ప్రభుత్వం 1980వ దశకంలోనే చట్టపరంగా తీసుకొచ్చిన ఈ సబ్‌ప్లాన్ విధానం నయా ఉదారవాద ఆర్థిక విధానాలు వచ్చాక క్రమంగా నీరుగారుతూ వచ్చింది. రాష్ట్ర స్థాయిలో సబ్‌ప్లాన్ చట్టం చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఉద్యమం సాగిన ఫలితంగానే ప్రభుత్వం 2013లో చట్టం చేసింది. అయితే, దాని కాల పరిమితి పదేళ్లుగా నిర్ణయించడంతో రానున్న జనవరి 24వ తేదీతో గడువు ముగుస్తుంది. సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలని దళితులు, గిరిజనులు, వివిధ ప్రజా సంఘాలు ఆందోళన చేయవలసిరావడం విచారకరం. అట్టడుగు వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని చెబుతున్న ప్రభుత్వం ఇలాంటి కీలకమైన అంశంపై మీనమేషాలు లెక్కించడం మాని కార్యాచరణకు ఉపక్రమించాలి. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక కేంద్రంలో సబ్‌ప్లానును క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారు. ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి నీతి ఆయోగ్‌ను తీసుకురావడమే పరమ తిరోగమన చర్య. అసలు ప్లానే లేకపోతే ఇక సబ్‌ప్లాన్ ఇంకెక్కడ అనే స్థితి తెచ్చారు. కాని దేశవ్యాప్తంగా ప్రజాగ్రహం పెల్లుబకడంతో బడ్జెట్‌లో ప్రత్యేకంగా కేటాయింపులు చేస్తున్నారు. కాని, అదంతా ఖర్చు చేయకుండా కోతలు పెట్టడం, ఇంకొన్ని నిధులను దారి మళ్లించడం షరా మామూలే! కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయల రాయితీలిస్తున్న మోడీ సర్కారు ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమానికి కనీస కేటాయింపులను కూడా ఖర్చు చేయకపోవడం సంఘపరివార్ నైజానికి నిదర్శనం. కాని, కేరళ లోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఆ రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టిల జనాభా శాతం కన్నా ఎక్కువ శాతం నిధుల్ని ప్రణాళికా వ్యయంలో కేటాయించడం శ్లాఘనీయం. దేశంలో అలా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంకేదీ లేదు. రాష్ట్రంలో సబ్‌ప్లాను చట్టం చేయడంతో నిధుల కేటాయింపు, ఖర్చునకు కొంత గ్యారంటీ వచ్చింది. కాని, 2018 నుండి రాష్ట్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు క్రమంగా తగ్గిస్తున్నారు. నిధుల మళ్లింపు యథేచ్ఛగా సాగిపోతోంది. జనాభా ప్రాతిపదికగా సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలి. ఆ ప్రకారం చూస్తే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో 20 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి కానీ అది కేవలం రూ.17,403 కోట్లు మాత్రమే. ఇందులోనూ ఎస్‌సి ఎస్‌టిల అభివృద్ధికి ఖర్చు చేసింది సుమారు ఐదు వేల కోట్లు మాత్రమేననీ మిగతా 12 వేల కోట్లను ఇతర పథకాలకు మళ్లించారన్న ఆరోపణ సత్య దూరం కాకపోవచ్చు. సబ్‌ప్లాన్ నిధులను ఆ తరగతులవారు నివసించే ప్రాంతాలు అంటే దళిత వాడలు, గిరిజన గూడేలు, తండాల అభివృద్ధికి, ప్రత్యేకించి మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేయాలి. చట్టం స్పష్టంగా చెబుతున్నా, గతంలోనూ, ఇప్పుడూ ప్రభుత్వాలు ఆ రీతిలో ఖర్చు చేయడంలేదు. రోడ్లు వేయడానికి, సాగు నీటి ప్రాజెక్టులకూ సబ్ ప్లాన్ నిధులనే వాడేయడం దారుణం. ఎవరైనా ప్రశ్నిస్తే వారూ వాడుకుంటారు కదా అన్న ఏలినవారి సమాధానం పేదలను, సబ్‌ప్లాన్ చట్టాన్ని వెక్కిరించడమే! ఆయా తరగతుల అభివృద్ధికి ప్రత్యేకించి ఖర్చు చేయవలసిన నిధులను నవరత్నాల్లో భాగంగా సాధారణ పథకాలకు వెచ్చించడం ధర్మం కాదు. ప్రభుత్వ రంగాన్ని పాలకులు క్రమంగా కుదించివేయడంతో సామాజిక న్యాయం చతికిలపడుతోంది. ఎస్‌సి, ఎస్‌టి లకు ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయివేటు రంగంలోనూ రిజర్వేషన్ల కోసం ఉద్యమించవలసిన పరిస్థితి. అణగారిన వర్గాల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. కనుక ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు వెచ్చించేలా సబ్‌ప్లాన్ చట్టం కొనసాగాల్సిందే. కేటాయింపులు అణగారిన తరగతులవారి అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలి. కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులు మళ్లించే వీలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి. ఉల్లంఘించేవారిపై చర్యలు తీసుకోవాలి. ఇలాంటి న్యాయమైన డిమాండ్లతో వివిధ సామాజిక సంఘాలు, సంస్థలు విశాల ఐక్య ఉద్యమం సాగించాలి. దానికి అభివృద్ధి కాముకుల, ప్రగతిశీల శక్తుల మద్దతు తప్పక లభిస్తుంది. ప్రభుత్వాలు ప్రజా ఒత్తిడికి తలొగ్గక తప్పదు.



తిరుపతి ఎంపీ డాక్టర్. గురుమూర్తి గారిని కలసిన అంబేడ్కర్ వారసులు స్టార్ కృష్ణ మరియు చంద్ర,రవి,భరత్, రవిచల్లపలెం యగయ్య సత్యవేడు రామన్న,అధ్యక్షులు వాసు సార్ మరియు అంబేడ్కర్ వారసులు కలిసి హ్యాపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..



కొవ్వూరు: ప్రజా పాలన ప్రతినిధి:. హెూం మంత్రి తానేటి వనిత క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు శుభాకాంక్షలు తెలియజేసినజిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ రాష్ట్ర హెూం శాఖా మంత్రి డా. తానేటి వనిత ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలును ఆదివారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రిని జిల్లా కలెక్టర్ డా. మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని హెూం మంత్రి తానేటి వనితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కోడి కూసే లోపు అవ్వ తాత చేతుల్లో వైయస్సార్ పెన్షన్ కానుక 2750





పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి): కోడి కూసే లోపు అవ్వ తాత చేతుల్లో జగనన్న పెన్షన్ 2750. ప్రతినెల ఒకటో తారీకు వచ్చిందంటే వృద్ధులు వితంతువులు పెన్షన్ కోసం ఎదురు చస్తుంటారు. ఈ సంవత్సరం 2500 నుండి పెన్షన్ పెంచుతూ 2750 పంపిణీ చేశారు నరసరావుపేట లోని 12 వార్డులో వైయస్సార్సీపీ రాష్ట్ర నాయకులు గంటన్నపేట గాబ్రియల్ ఆధ్వర్యంలో నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలకు తెల్లవారుజామున వృద్ధుల ఇంటికి వెళ్లి పెన్షన్ ఇవ్వటం జరిగింది.జనవరి లివైఎస్సార్ పెన్షన్ కానుకలి రూ.2,500కి పెంపు. 61.75 లక్షల మందికి ప్రయోజనం చేకూర్చిన సీఎం జగన్ . ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బియ్యపు పవిత్ర రెడ్డి జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి ప్రజాపాలన న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ లో వైసీపీ రేణిగుంట, తొట్టంబేడు మండల ఇంచార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి జన్మదినం సందర్భంగా 16వ వార్డు వైసీపీ ఇంచార్జ్ షేక్.ఫజల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముస్లిం మైనారిటీ వక్ఫ్ బోర్డ్ తిరుపతి జిల్లా చైర్మన్ షేక్.సిరాజ్ బాషా పాల్గొని కేక్ కట్ చేసి అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో 16వ వార్డు వైసీపీ ఇంచార్జ్ షేక్.ఫజల్,షేక్.కరీముల్లా, చిన్న,సిద్ధల గారి మురళి,షాకిర్,ఇస్మాయిల్, బషీర్, అన్వర్,రెడ్డి,అమీన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట టీడీపీలో నవ్యోత్సాహం

**టీడీపీ కార్యాలయంలో పండగ వాతావరణం**

**వేలాది మంది శుభాకాంక్షలు,దీవెనలు అందుకున్న డా.చదలవాడ అరవింద బాబు**

**పది వేల మందికి నూతన సంవత్సరం విందు ఏర్పాటు చేసిన డా.చదలవాడ**







పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి): నూతన సంవత్సరం సందర్భంగా నరసరావుపేట టీడీపీలో నవ్యోత్సాహం నెలకొంది.డిసెంబర్ 31కి వీడ్కోలు పలికారు.జనవరి 1 కొత్త సంవత్సరాన్ని సరికొత్త ఆశయాలతో స్వాగతించారు.2022 సంవత్సరమంతా నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు చేసిన పోరాటం,టీడీపీ అధిష్టానం ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో విజయవంతం అయ్యింది. అధికారంలోకి వచ్చేది తెలుగుదేశమేనని పల్లె ప్రజలకు సైతం స్పష్టత వచ్చేసింది.నూతన సంవత్సర వేడుకలతో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ కార్యాలయం సరికొత్తగా అలరించింది.నియోజకవర్గం వ్యాప్తంగా వేలాది మంది కార్యకర్తలు,నేతలు తరలివచ్చి డా.చదలవాడ అరవింద బాబుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.డా.చదలవాడ అందరినీ పేరు పేరునా పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పది వేల మందికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు.కొత్త సంవత్సరం తెలుగుదేశానికి సరికొత్త బలం తీసుకొచ్చిందని,టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు బాదుడే బాదుడు,ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ విధ్వంస పాలన పై ప్రజల్లో చైతన్యం తేగలిగామన్నారు. తెలుగుదేశం ఆశాకిరణం.. యువతేజం నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టడం కోట్లాది మంది టీడీపీ కుటుంబ సభ్యులకు కొత్త సంవత్సరం కానుకేనని డా.చదలవాడ పేర్కొన్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పార్టీ కార్యాలయానికి జనప్రవాహమై తరలివచ్చారు.నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బాగా పుంజుకోవడంతో ఇప్పటి వరకూ మౌనంగా సమదూరం పాటిస్తూ వస్తున్న పార్టీ నేతలు కూడా పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర సందడిలో పాలుపంచుకున్నారు.రాష్ట్రంలోనే కాదు, నరసరావుపేటలోనూ వచ్చేది టీడీపీయేనని,ఈ కొత్త సంవత్సరం వేడుకలు తెలుగుదేశంకి కొండంత ఉత్సాహాన్నిచ్చాయి.ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్,గోనుగుంట్ల కోటేశ్వరరావు,వంగులూరి ఆంజనేయ చౌదరి,పూదోట సునీల్,కడియాల రమేష్, బండరుపల్లి విశేశ్వరావు,వెన్న బలకోటి రెడ్డి,మీరవాలి,కొట్ట కిరణ్,కుమ్మేత కోటిరెడ్డి,చెన్నుపాటి నాగేశ్వరరావు,కాంద్రతి సాంబయ్య టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## పండుగ వాతావరణంలో నూతన పింఛన్ల పంపిణీ

**రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : వైఎస్సార్ పింఛన్ కానుక పెంపుతో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం వచ్చిందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. సత్యనారాయణపురం, చుట్టుగుంట, అజిత్ సింగ్ నగర్, ప్రకాష్ నగర్, వాంబేకాలనీలలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది. వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంఛార్జిలతో కలిసి ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే మల్లాది విష్ణు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. చంద్రబాబు గత పాలనలో పింఛనుదారులలో ఒకరు చనిపోతే తప్ప మరొకరికి పింఛన్ ఇచ్చే వారు కాదని పేర్కొన్నారు. అటువంటి అమానవీయమైన విధానానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వస్తి పలికారన్నారు. తెలుగుదేశం హయాంలో ఎన్నికల ముందు వరకు కేవలం రూ.వెయ్యి మాత్రమే పింఛన్ ఇచ్చే వారని గుర్తుచేశారు. కానీ నేడు ఒక్కొక్కరికీ రూ.2,750 చొప్పున అందిస్తుండటంతో అవ్వాతాతల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తోందని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కేవలం 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్లను ఇచ్చిందని.. కానీ ఈ ప్రభుత్వంలో 64.06 లక్షల మందికి అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం నెలకు రూ. 1,765 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. ఒక్క సెంట్రల్ నియోజకవర్గంలోనే ప్రతినెలా రూ. 7 కోట్ల 22 లక్షల 54 వేలు పింఛన్ రూపంలో అందిస్తున్నట్లు మల్లాది విష్ణు తెలియజేశారు. చంద్రబాబు హయాంలో నియోజకవర్గంలో 17 వేలు మాత్రమే ఉన్న పింఛన్లను.. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 26,118 కు పెంచడం జరిగిందన్నారు. గతంలో పోలిస్తే దాదాపు రూ. 10 వేల మందికి అధికంగా ఈ ప్రభుత్వం పింఛన్ ను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ ఒక్క నెలలోనే 957 మందికి నూతన పింఛన్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తెల్లవారుజామున 6 గంటల నుంచే అవ్వాతాతలు, వితంతువులు, వికలాంగులు, ఇతర లబ్ధిదారులు ఎక్కడ ఉంటే అక్కడికి వాలంటీర్లు వెళ్లి పింఛన్ డబ్బును అందజేస్తున్నారన్నారు.పింఛన్ పెంపుపై లబ్ధిదారుల సర్వత్రా హర్షంకె.వాసు, పింఛన్ దారుడు(వాంబేకాలనీ) మాట్లాడుతూ..లి ఎన్నికలు వస్తే తప్ప చంద్రబాబుకు వృద్ధులు గుర్తుకొచ్చేవారు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఈ ప్రభుత్వం అవ్వాతాతలకు అన్నివిధాలుగా అండగా నిలుస్తోందని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యను విన్నవించిన వెంటనే పరిష్కారానికి ఎమ్మెల్యే మల్లాది విష్ణు చూపిన చొరవ మరువలేమన్నారు. నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక చేయూతకు గానూ సీఎం వైఎస్ జగన్ గారికి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమాలలో సిడిఓ జగదీశ్వరి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సేవే మా పరమార్థం



ప్రజాపాలన ప్రతినిధి శ్రీకాళహస్తి :పేదల సేవే తమ పరమార్థమని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర డిప్యూటీ ఛైర్మన్ వెలంపాటి కోటేశ్వరబాబు, ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి చెప్పారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆదివారం తొట్టంబేడు మండలం పిల్లమేడు, మామిడిగుంట గిరిజనకాలనీల్లో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో గిరిజనులకు దుప్పట్లు, పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు, కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వినియోగదారుల హక్కులను కాపాడటానికి పని చేస్తోందన్నారు. వినియోగదారులకు ఎవరైనా అన్యాయం చేస్తే తమ కమిషన్ కు తెలియచేయాలని వారు కోరారు. తాము ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. తాము వినియోగదారుల హక్కుల కోసమే కాకుండా ఈ కమిషన్ ద్వారా పేదలకు సేవ చేయాలని కూడా నిర్ణయించుకున్నట్లు వారు చెప్పారు. పేదలకు సేవ చేయడానికి ఇదో మంచి వేదిక అని వారు అభిప్రాయపడ్డారు. పేదలకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పెద్దలు చెప్పారని... అందుకే తాము పేదలకు సేవ చేస్తున్నట్లు వారు చెప్పారు. పేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉందన్నారు. పేదలకు మరిన్ని సేవలు అందించి అందరికీ ఆదర్శంగా ఉండాలన్నదే తమ అభిమతం అన్నారు. అనంతరం ఎన్ సీ ఆర్ సీ పై పిల్లమేడు, మామిడిగుంట గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురవయ్య, భాస్కర్, ధనుంజయ్, మహేష్ నాయుడు, సురేష్, బాబు, మణికంఠ, రామయ్య, శ్రీను, కాటయ్య, రాఘవయ్య, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ మంచి ఇంట.., మళ్ళీ ఆనాటి కళ..!

**పూర్వ వైభవం మళ్లీ సంతరించుకుందా అన్నట్లు నాయకులు, కార్యకర్తల సందడి**

**చీరాల, పర్చూరు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో పండగ వాతావరణం**

**పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జిగా ఆమంచి బాధ్యతలు స్వీకరిస్తున్నారన్న నేపథ్యంలో,**



చీరాల, జనవరి 01, ప్రజాపాలన : దశాబ్ద కాలంగా రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర పోషించి, ఇండిపెండెంట్గా ఎమ్మెల్యేగా గెలిచి, చరిత్ర సృష్టించిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఇంట,నూతన సంవత్సర సందర్భంగా పూర్వ వైభవం సంతరించుకుందా అన్నట్లు, ఆనాటి కళ నూతన సంవత్సర వేడుకలలో కనిపించింది. చీరాల నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా, పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆయా రంగాల ప్రముఖులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై,మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.పర్చూరు నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇన్చార్జిగా ఆమంచి కృష్ణమోహన్ బాధ్యతలు స్వీకరిస్తున్నా రన్న నేపథ్యంలో, పర్చూరు నియోజకవర్గంలో కూడా, పలుచోట్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, పెద్ద సంఖ్యలో ఫ్లెక్సీలు వెల వటం విశేషం.కొంతకాలం స్తబ్దుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పందిళ్ళపల్లి నివాసం, నూతన సంవత్సర వేడుకల సందర్భం గా, తిరునాళ్ల వేడుకలను తలపించేలా, చీరాల, పర్చూరు వైసిపి నాయకులు, కార్యకర్తలతో కళకళలాడింది.



## తంగిరాల ఇంటి వద్ద అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు



నందిగామ జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణం లోని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజలు తదితరులు విరివిగా హాజరయ్యారు ఈ కార్యక్ర మం లో భాగంగా సౌమ్య నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేకు కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలి పారుఈ సందర్భంగాల సౌమ్యకు తెదేపా నాయకు లకు ,కార్యకర్తలకు, నందిగామ నియోజకవర్గ ప్రజ లందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కోడూరు ప్రజాపాలనజనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రి గంగయ్య ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు కేకులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు మరియు కోడూరు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పిట్టలంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ భావిశెట్టి ప్రభాకర్ రావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వీర మహిళ కొండవీటి సునీత, తోట సోమశేఖర రావు ,మేడా పిచ్చయ్య ,సజ్జా మల్లికార్జునరావు ,కోట రాంబాబు ,బడే లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కోడూరు మండలం ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు



కోడూరు ప్రజా పాలన: మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం అవనిగడ్డ లోని ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ కడవకొల్లు నరసింహారావుకు పూల మొక్కలు, బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, కోడూరు మండలం వైసిపి నాయకులు పరిసే మాధవరావు,

## లైబ్రరీ శాశ్వత కమిటీ ఎన్నిక




గోకవరం ప్రజాపాలన జనవరి 1: తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు అందరూ ఆధ్వర్యంలో సొంతంగా లైబ్రరీని ఏర్పాటు చేసుకున్నారు.ఈరోజు వారిలోంచి కొంతమందిని శాశ్వత సంఘ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా చిక్కం దొరబాబు మాస్టారు.అధ్యక్షులుగా పాటి రాజా.సభ్యులుగా కాకర విష్ణు.పెదిరెడ్ల రాజు మాస్టారు, పంతం త్రిమూర్తులు, తిరుపతి బాబి, కర్రీ శివ రామకృష్ణ.చిక్కంసతీష్ బాబు, పాటి వెంకట రమణ,ఉంగరాల రాంబాబుఏగ్రీవంగా ఎన్నికోడం జరిగిందిదివంగత ఉంగరాల అబ్బులు జ్ఞాపకార్థం వారి కుమారులు ఉంగరాల శ్రీను, కాశీ. సుబ్రమణ్యం.రాంబాబు గ్రంథాలయంనకు 6000/ పుస్తకాలు కొనడం జరిగినది. గ్రంథాలయం మౌలిక వసతులు కొరకు 5000/ డాక్టర్ సత్యం అప్పారావు విరాళం ఇవ్వడం జరిగినదిఈ కార్యక్రమానికి గ్రంథాలయం సభ్యులు పాల్గన్నారు

## తెలుగుదేశం వారు ఎల్లో మీడియాని అడ్డం పెట్టుకొని పెన్షన్ తీసేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు: నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 1 (ప్రజా పాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లో మీడియాని అడ్డం పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ లో ఫంక్షన్స్ , రేషన్ కార్డులు తీసేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడ పెన్షన్ తీసివేయటం లేదని, రేషన్ కార్డులు తీసేయట్లేదని అన్నారు. అన్నిచోట్ల అందరికీ పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే తెల్లవారుజామున ఇంటికి వెళ్లి పెన్షన్ ఇస్తున్నారు అంటే అది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు. అధికారులు విచారిస్తున్నారని అందరికీ పెన్షన్ ఇస్తారని అన్నారు. ఎవరైనా పెన్షన్ రాకపోతే టెన్షన్ ఇప్పిస్తామని తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలో మూడువేల పెన్షన్స్ ఉన్నాయని అందరికీ పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు .ఎల్లో మీడియా ద్వారా తెలుగుదేశం నాయకులు అబద్ధపు మాటలు మాట్లాడుతూ తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు .చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 39 లక్షల మందికి నాలుగు వందల అరవై కోట్ల రూపాయలు పెన్షన్ ఇచ్చే వాళ్ళని వైయస్సార్ ప్రభుత్వం 62.5 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నామని నెలకి 2750 రూపాయలు చొప్పున కనిపిస్తున్నామని తెలిపారు. ప్రతి నెలకి 1750 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చేసే అద్భుత ప్రచారం ప్రజల నమ్మరని అన్నారు ఎక్కడ లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ లో తెల్లవారుజామునే ఇంటికి వెళ్లి వాలంటీర్లు ఇస్తున్నారని ప్రతి తాత అవ్వ సంతోషంగా ఉన్నారని అన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నందిగామ జనవరి ఒకటి ప్రజా పాలన ప్రతినిధి నూ తన సంవత్సర వేడుకలు గ్రామ గ్రామాన అంబరా న్నంటాయి అదే క్రమంలో పట్టణంలోని స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో కూడా నూతన సంవత్సర వే డుకలు పార్టీ తరఫున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు పాల్గొని కేకును కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని అనేక ప్రభుత్వ అధి కారులు ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అలా తెలిపిన వారిలో పోలీస్ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుఈ సం దర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహ న్ రెడ్డికి , నియోజకవర్గ ప్రజలకు , పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు , నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు, కొత్త సంవత్సరంలో ఎ దురయ్యే సరికొత్త సవాళ్లను తట్టుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు .

## మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు



జగ్గయ్యపేట జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి మాజీ శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివా సం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరి గాయి. మొదట టిడిపి విజయవాడ పార్లమెంట్ అ ధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు శ్రీ నెట్టెం రఘురాం ని వాసానికి వెళ్లి వారిని శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా తెదేపా అభిమానులు వే యించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను పెద్దలు ఆవిష్కరించారు.అనంతరం శ్రీరాం తాతయ్య తెదేపా నాయకులకు ,కార్యకర్తలకు, జగ్గయ్యపేట నియోజక వర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

## కొత్త సంవత్సరానికి శ్రీకారం చుట్టిన ఎంపీపీ కారే శ్రీను



కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం. ఎంపీపీ కారే శ్రీను కారే సుధా ఎంపీపీ సొంత గృహం కోనపై పేట లో ఎంపీపీ. కారే శ్రీను. సీనియర్ నాయకులు వైయస్సార్ జ్యోతుల బాబులు అలాగే శ్రీరామపురం గ్రామ సర్పంచ్. రావి రమేష్ కోనపై పేట వైయస్సార్ కార్యకర్తలు అలాగే గ్రామ పెద్దలు సమక్షంలో కొత్త సంవత్సరమునకు కేక్ కటింగ్ చేశారు ఈ సందర్భంగా. ఎంపీపీ. కార్య సీను విలేకరులతో మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టే పథకాలను బడుగు బలహీన వర్గాల వారికి అందే విధంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నానని కోనపైపేట గ్రామ పెద్దలకు అలాగే వైయస్సార్ కార్యకర్తలకు ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైయస్సార్ సీనియర్ నాయకులు జ్యోతులు బాబులు అలాగే శ్రీరాంపురం గ్రామ సర్పంచ్. రావి రమేష్ హాజరయ్యారు అలాగే కోనపై పేట వయసు సర్పంచ్ కారే ఉదయ్ కిరణ్ గ్రామ పెద్దలు ఎర్రిపల్లి దేవుడు కారే మారయ్య అర్జిల్లి నాగేశ్వరావు తిత్తి ధనరాజ్ ఇంకా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టుడే న్యూస్ పిఠాపురం నియోజకవర్గం రిపోర్టర్ కృష్ణ.

## అమ్ములు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం: మాజీ ఎమ్మెల్యే. నెహ్రూ



గోకవరం ప్రజా పాలన జనవరి 1నెలగంట పర్వదినాల్లో అమృత ఘడియల్లో పుణ్యాస్థీగా స్వర్గంలోకి ప్రవేశించిన టౌన్ సీనియర్ రిపోర్టర్స్ మద్దాల బ్రదర్స్ మాతృమూర్తి మద్దాల అమ్ములు సోమవారం ఏకాదశి రోజున స్వర్గస్థులు అయ్యేరన్నారు. కుటుంబ సభ్యుల ఉన్నతికై అహోర్టిశలు శ్రమించి, ప్రేమానురాగాలతో అందరికీ వెలుగు నిచ్చి , జీవన జ్యోతి గా ఆఖరి వరకు దారి చూపి, అలసి సొలసి పోయి విశ్రమించిన మద్దాల బ్రదర్స్ మాతృమూర్తి మద్దాల అమ్ములు కి నివాళులు అర్పించారు. గోకవరం టౌన్ సీనియర్ రిపోర్టర్లు మద్దాల బ్రదర్స్ తల్లి అమ్ములు గారు ఇటీవల మరణించడంతో మద్దాల బ్రదర్స్ ను శనివారం గోకవరం లోని మద్దాల బ్రదర్స్ స్వగృహం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నెహ్రూ వెంట మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి భద్రం, పాలూరి బోసు బాబు, గునితే భరత్, ఈది అశోక్, ఉంగరాల గణేష్, గుండా శివప్రసాద్, పోసిన ప్రసాద్, కొంగరపు రాజు, మింది నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లకు నూతన సంవత్సరశుభాకాంక్షల వెల్లువ

**నూతన సంవత్సర వేడుకలతో, పండుగ వాతావరణ సందడి**



చీరాల, జనవరి 01, ప్రజాపాలన : చీరాల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు, ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమంలో, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి కి, చీరాల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు కి, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై,ఎమ్మెల్యే కరణం రామ కృష్ణ మూర్తి, వైసీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ లకు, పుష్పగుచ్చాలు, స్వీట్స్ అంద జేసి, శాలువాలు కప్పి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో హాజరైన నాయకులు కార్యకర్తలతో, ఆర్ అండ్ బి అతిథి గృహ, పరిసర ప్రాంతాలు నూతన సంవత్సర వేదు కలతో, పండుగ వాతావరణ సందడి నెలకొంది. కార్యక్రమంలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ జి.ఎం తాడివలస సురేష్ , తాడివలస కుమార్, డాక్టర్ పంబా నరేష్, కాజా, హరి, వెంకటేశ్వర్లు, ఆనంద్, సూర్య మరియు వైద్య సిబ్బంది, ఆయా రంగాల ప్రముఖులు, నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు సాంప్రదాయక పిండి వంటల పంపిణీ



చీరాల, జనవరి 01, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం మండలం వేటపాలెంలో, పట్టభద్రుల సంఘం ఆధ్వర్యం లో, జీవీకేసీ స్వామి దయానంద సరస్వతి సేవాశ్రమం మరియు ఆంధ్ర ప్రదేశ్ గిరిజన బాలుర వసతి గృహం విద్యార్థులు తో నిర్వహించిన ఆటా -పాట, మాటా-మంతి కార్యక్రమంలో, నూతన సంవత్సర వేడుకలలో భాగంగా వూర మస్తాన్ రావు అండ్ శివరాజ కుమారి ట్రస్ట్ , చీరాల వారు విద్యార్థులకు సాంప్రదాయక పిండివంటలు అరిసెలు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. పట్టభద్రుల సంఘ అధ్యక్షుడు ప్రత్తి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ, ట్రస్ట్ వారు జనవరి నెల, ప్రధాన పండుగ సంక్రాంతి ని గుర్తుకు తెస్తూ, సాంప్రదాయక పిండి వంటలు అరిసెలు తెచ్చి, వసతి గృహం విద్యార్థులకు పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో పట్టభద్రుల సంఘం సహాయ కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, వంగర వెంకట్రావు, వివేక్, బోల్లేపల్లి బెంజమన్, కొనేదలు సుధాకర్, బొలిశెట్టీ సాయి, ప్రేరక్ సుబ్రహ్మణ్యము, లక్ష్మీ, మౌనిక, స్వామి రాఘవేంద్ర,ఉపాధ్యాయులు శివ కోటి, మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ బాలికల ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల వసతి గృహం విద్యార్థినులు కూడా కలిసి, అందరికి పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు.

## పద్మశాలీయుల అభ్యున్నతికై కృషి చేస్తా: ఏపీ స్టేట్ బిసి కమిషన్ మెంబర్ అవ్వారు ముసలయ్య



చీరాల, జనవరి 01, ప్రజాపాలన : చీరాలలో ఏ.పి స్టేట్ బి.సి. కమీషన్ మెంబర్ అవ్వారు ముసలయ్య "వెసో " ఆఫీసు నందు, బాపట్ల జిల్లా పద్మశాలి ఎంప్లాయిూస్ వెల్ఫేర్ అసోసియే షన్ వారి అధ్వర్యంలో, "2023" నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించారు. బాపట్ల జిల్లాలోని 50 మంది ఉద్యోగస్తులు హాజరై, క్రొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో "పద్మశాలి ఎంప్లాయిూస్ వెల్ఫేర్ అసోసియేషన్ గా ఏర్పడిన సందర్భములో, నూతన సంవత్సర క్యాలెండరును, ఏ.పి స్టేట్ బి.సి. కమీషన్ మెంబర్ అవ్వారు ముసలయ్య ఆవిష్కరించగా, బాపట్ల జిల్లా పద్మశాలీ ఎంప్లాయిూస్ అసోసియేషన్ వారి క్యాలెండరును చీరాల మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఇందిరా ప్రియదర్శిని "లా" కాలేజీ ప్రిన్సిపాల్ డా. కౌతరపు నటరాజకుమార్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.వి .కె . నాగేశ్వరరావు, కోశాధికారి బిట్రా శేషసాయి, ఉపాధ్యక్షులు బిట్రా గోఖుల్చంద్, బట్టు రవీంద్రనాథ్, ఆకురాతి సత్యనారాయణ, మహిళా కార్యదర్సులు బిట్రా సుజాత, రాచాబత్తుని అన్నపూర్ణ, బాపట్ల అండ్ కర్లపాలెం పద్మశాలీయ సేవాసంఘం గౌరవాధ్యక్షులు గుంటి జగన్మోహనరావు, నారాయణం పాపారావు, అధ్యక్షులు పోసా ఏడుకొండలు,గోలి అరుణకుమార్, పాల్గొన్నారు.

## పెన్షన్లను అందజేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలు జనవరి1ప్రజాపాలన ప్రతినిధి:పా దయాత్రలో జగనన్న ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 3000 రూపాయల వరకు ఇస్తానని హామీ ఇచ్చి దాని ప్రకారం విడతల వారీగా పెంచుకుంటూ 2750 రూ పాయలను శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ సా మినేని ఉదయభానుఆదేశాల మేరకు ఆదివారం పె నుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాల యం నందు పెంచిన పెన్షన్ ను అలానే కొత్తగా మం జూరైన పెన్షన్ లను లబ్ధిదారులకు పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల పద్మ కు మారి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగినదిఈకార్యక్రమ ములో పంచాయతీ కార్యదర్శి జి.శ్యాం బాబు .ఉపస ర్పంచ్ బాడిశ పాపారావు . వార్డు సభ్యులు రెగండ్ల రాధ, బత్తుల పద్మ ,గుజ్జర్లపూడి రాంబాయి, చెని సు నీత వేల్పుల మాధవి, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు మరియు గ్రామ వైయస్సార్సీపి నాయ కులు తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 1 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.. నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ 60 అడుగుల రోడ్ నందు గల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు,నాయకులు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.పుష్పగుచ్చాలు, శాలువాలు, పుస్తకాలు,పెన్నులు బహుమతిగా తీసుకువచ్చి తమ అభిమానం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. 2023 సంవత్సరంలో నరసరావుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి కృషి చేస్తా అన్నారు ఒకటో తేదీ నుంచి పింఛన్లు ఆగిపోతున్నాయని విపక్షాలు చేసిన ఆరోపణలలో నిజం లేదన్నారు.కొత్త ఏడాదిలో ఏ ఒక్కరికి కూడా పింఛన్ ఆగకుండా తలుపు తట్టి రూ.2,750 ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలం:మండలంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్బంగా ఒక్కరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలో గ్రామాలలో మహిళలు తమ ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. గ్రామాలలో వేకువజామున యువకులు కేరింతలు కొడుతూ, టపాసులు కాలుస్తూ, బైక్ విన్యాసాలు చేస్తూ, కేక్ లు కట్ చేస్తూ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో వైసిపి, టిడిపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్లు ఆకట్టుకున్నాయి. మండలంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ అభిమాన నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నరసరావుపేటకు వెళ్ళారు. మండలంలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగింది.

## నూతన సంవత్సర వేడుకలలో ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపిన సాహితీ సంస్థలు



అనంతపురం నూతన సంవత్సరం 2023 శుభారంభం వేడుకలను, 01-01-2023, అనంతపురం నగరంలో, వివిధ రాజకీయ, సామాజిక, సాహిత్య, ప్రజా సంఘాలు, వివిధ వర్గాల ప్రజలు అధికారులు ఘనంగా జరుపుకున్నారు.. ఈసందర్భంగా ఈ వేడుకలలో భాగంగా నేడు .., మహాబోధి సాహిత్య



వేదిక మరియు గుర్రం జాషువా సాహిత్య పీఠం నాయకుల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులను కలసి మొక్కలను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.వీరు కలసిన వారిలో తొలుత సత్యసాయి జిల్లా హిందూపురం యంపి శ్రీ. గోరంట్ల మాధవ్, అనంతపురం యంపి డా. తలారి రంగయ్య , అనంతపురం స్థానిక శాసనసభ్యులు శ్రీ అనంత వెంకటరామిరెడ్డి, కోసం మాజీమంత్రి శ్రీ సాకే శైలజానాథ్, అనంతపురం మాజీ శాసనసభ్యులు శ్రీ. వైకుంఠం ప్రభాకర చౌదరి, వై యస్ ఆర్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ అనంత చంద్రారెడ్డి గార్లను కలసి మొక్కలను సమర్పించి, శు భాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా వారితో మాట్లాడుతూ .. రానున్న రోజులలోయస్సియస్టీల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వపరంగా పార్టీలకతీతంగా, నాయకులు తమ సేవలందించాలని కోరారు.నాయకులను కలసిన వారిలో గుర్రం జాషువా సాహిత్య పీఠం గౌరవధ్యక్షులు డా.నేమకల్ రంగస్వామి, మహాబోధి సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు దాసన్నగారి కృష్ణమూర్తి, గుర్రం జాషువా సాహిత్యపీఠం ప్రధాన కార్యదర్శి హెచ్. నాగలింగయ్య, 100 టీఎంసీ ల నాయకులు గొడ్డురామాంజనేయులు, తదితరులు వున్నారు.

## ఎపిటిఎఫ్ (1938) గుంటూరు జిల్లా క్యాలెండర్ ప్రారంభం



గుంటూరు: ఎపిటిఎఫ్ (1938)గుంటూరు జిల్లా 2023 క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖాధికారిణి పి.శైలజ గారి చే ప్రారంబించుటమైనది.అదే విదంగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ ,గుంటూరు మండల విద్యాశాఖాధి కారి వారికి మన సంఘం తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పుతూ ఎపిటిఎఫ్ డైరీని బహుకరించాము.ఈ కార్యక్రమం లో జిల్లా 1అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందు వెళాంగణిరాజు, మేకల సుబ్బారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టెబోయిన నర్సిసింహారావు, జిల్లా సహాధ్యక్షులు పి.రమేష్, అదనపు కార్యదర్శి మోపిదేవి శివశంకర రావు తదితరులు పాల్గొన్నారు. మేకల సుబ్బారావు ప్రధాన కార్యదర్శి ఎపిటిఎఫ్ గుంటూరు జిల్లా.

## తిరుమలలో దర్శనాల్లో మార్పులు లేవు



తిరుమల, :శ్రీవారి ఆలయంలో మార్చి నుండి 6 నెలలపాటు స్వామివారి దర్శనం నిలుపుదల ప్రచారం అవాస్తమని.. టీటీడీ తెలిపింది. భక్తులు ఇలాంటి వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది. యధావిధిగా మూలమూర్తి దర్శనం ఉంటుందని శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు శ్రీ వేణుగోపాల దీక్షితులు స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఆనంద నిలయం బంగారు తాపడం పనుల కోసం స్వామివారి దర్శనాన్ని ఆరు నెలల పాటు నిలిపివేస్తారని కొన్ని ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వార్తలు వాస్తవం కాదన్నారు. టీటీడీ ఆగమ సలహామండలి సూచనల మేరకు తిరుమల శ్రీవారి ఆలయ ఆనందనిలయం బంగారు తాపడం పనులు ప్రారంభించి 6 నెలల్లో పూర్తి చేయాలని టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించింది. ఈ మేరకు బాలాలయం ఏర్పాటుకు ఆలయ అర్చకులు 2023, మార్చి1న తేదీన ముహూర్తంగా నిర్ణయించారు. ముందుగా వారం రోజులపాటు బాలాలయ నిర్మాణానికి అవసరమైన వైదిక క్రతువులు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా గర్భాలయంలోని మూలమూర్తి జీవకళలను కుంభంలోకి ఆవాహన చేసి బాలాలయంలో ఏర్పాటు చేసే దారు(కొయ్య) శ్రీ వేంకటేశ్వర స్వామివారి విగ్రహంలోకి ప్రవేశపెడతారు. ఆ తర్వాత ఆనంద నిలయానికి బంగారు తాపడం పనులు చేపడతారు.ఇందుకోసం పట్టే ఆరు నెలల సమయంలో గర్భాలయంలోని మూలమూర్తిని భక్తులు యధావిధిగా దర్శించుకోవచ్చు. బాలాలయంలోని దారు విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకోవచ్చు. గర్భాలయంలో మూలమూర్తికి ఆర్జిత సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. గర్భాలయంలో మూలమూర్తికి, బాలాలయంలోని దారు విగ్రహానికి ఉదయం సుప్రభాతం నుండి రాత్రి ఏకాంత సేవ వరకు అన్ని ఆర్జిత సేవలు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారికి నిర్వహించే కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలన్నీ యధావిధిగా జరుగుతాయి. 1957-58వ సంవత్సరంలో ఆనంద నిలయానికి బంగారు తాపడం జరిగిన సందర్భంలో, 2018వ సంవత్సరంలో శ్రీవారి ఆలయంలో బాలాలయం నిర్వహించిన సందర్భంలో ఉన్న రికార్డుల ప్రకారం భక్తులకు శ్రీవారి మూలమూర్తి దర్శనం, ఉత్సవమూర్తులకు కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం తదితర సేవలు నిర్వహించడం జరిగింది.వాస్తవం ఇలా ఉండగా, కొన్ని ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల్లో 6 నెలల పాటు శ్రీవారి మూలమూర్తి దర్శనం ఉండదని జరుగుతున్న దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## బీఆర్ఎస్‌లో చేరనున్న ఏపీ కీలక నేతలు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీపై దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఏపీలో బీఆర్ఎస్ పాత్రపై రకరకాల ఉహాగానాలు వినిపిస్తోన్నాయి. ప్రధాన పార్టీలకు చెందిన కొందరు నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. తాజాగా ఏపీలోని ముగ్గురు కీలక నేతలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. జనసేన నేత తోట చంద్రశేఖర్ సోమవారం మధ్యాహ్నం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారని సమాచారం. అలాగే మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, పార్థసారథి బీఆర్ఎస్‌లో చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది.బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడిగా మాజీ ఐఏఎస్ తోట చంద్రశేఖర్ పరిశీలనలో ఉన్నారు. తోట చంద్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం ద్వారా-ఏపీలో బలంగా ఉన్న కాపు సామాజిక వర్గం ఓటు బ్యాంకును ఎఫెక్ట్ చేసేలా కేసీఆర్ వ్యూహం రచించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన చంద్రశేఖర్ కాపు సామాజిక వర్గానికి చెందినవారు. ఆయన పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడ్ని చేస్తే కాపుల్లో కొందరు బీఆర్ఎస్ వైపునకు ఆకర్షితులవుతారని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.తోట చంద్రశేఖర్ గతంలో వైసీపీలో పని చేశారు. 2014లో ఏలూరు లోక్ సభ నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగి.. టీడీపీ అభ్యర్థి మాగంటి బాబు చేతిలో పరాజయం పాలయ్యారు. ఆ తరువాత జనసేనలో చేరారు. 2019 ఎన్నికల్లో గుంటూరు వెస్ట్ నుంచి పోటీ చేసినా.. ఫలితం దక్కలేదు.

# కోడికూయక ముందే వైఎస్ఆర్ పెన్షన్ పంపిణీ









కారంపూడి... జనవరి01..ప్రజాపాలన... ప్రతినిధి....మండలంలోని తెల్లవారుజామున కోడి కూయక ముందే వైయస్సార్ పెన్షన్లు వాలంటీర్ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ కార్యక్రమం వాలంటీర్లు చేపట్టారు పెన్షన్ 2500 నుండి 2750 రూపాయలకు పెంచడంతో వాలంటీర్లతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు ఆయా గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను వివరించి పించిన్ దారులకు వారి చేతుల మీదుగా పింఛన్ ను అందజేశారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో పండుగల ఏర్పాటు చేసి వృద్ధులకు పింఛన్ దారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్సాహంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు దీంతో వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తూ నూతన సంవత్సరం రోజున వారి వద్దకు వచ్చి శుభాకాంక్షలు తెలుపుతూ ఫించను డబ్బులు ఇచ్చినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలంటూ దీవెనలు అందించినట్లు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలిపారు.పేట సన్నెగండ్ల గ్రామంలో మండల పార్టీ కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, బుల్లిబ్బాయి, కారంపూడి గ్రామంలో జెడ్పీటిసి షేక్ షఫీ, గ్రామసర్పంచ్ రామావత్ ప్రమీల భాయ్ తేజ నాయక్, ఎంపీటీసీ ఆరిఫ్, పార్టీ యూత్ అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బోమ్మిన ఆల్లయ్య ఎంపిటిసి వేముల పద్మ లింగయ్య, పెద్ద కొదమగుండ్ల గ్రామంలో ఎంపీపీ మేకల శారద శ్రీనివాస్ రెడ్డి, మందాల అంజిరెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, అల్లు వెంకటేశ్వర రెడ్డి, ఒప్పిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ ఇరిగిదండ్ల రమణ ఏడుకొండలు, మాజీ సర్పంచ్ రామి దేని లక్ష్మీ అంజయ్య, ఓగురి రామయ్య, పంగులూరు చిన వెంకటనరసయ్య తో పాటు ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్లు తొలగిస్తున్నారు అన్న ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దు: ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జనవరి 01: .గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో వైఎస్సార్ పెన్షన్ కానుక సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నూతన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కొడాలి నాని 2వేల 750 రూపాయల పెన్షన్ నగదు పంపిణీ చేశారు.పెన్షన్లు తొలగిస్తున్నట్లు మీడియాలో వస్తున్న ప్రచారం అవాస్తవమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అంది తీరుతాయని ఎమ్మెల్యే నాని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, పురపాలక సంఘ అధికారులు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ సందర్భంగా ఏపీలో ఏరులై పారిన మద్యం

గుంటూరు: న్యూ ఇయర్ సందర్భంగా ఏపీలో మద్యం ఏరులై పారింది. డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు రూ.127 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. బార్లలో రూ.15 కోట్ల మద్యం విక్రయించగా, మొత్తంగా ఒక్కరోజే రూ.142 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సరాసరి రోజువారీ మద్యం అమ్మకం రూ.72 వేల కోట్లు జరిగింది. డిసెంబర్ 31న ఏపీ వ్యాప్తంగా 1,54,000 లిక్కర్ కేస్‌లు, 72 వేల బీరు కేస్?ల అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 31న 50 శాతం మద్యం అమ్మకాలు పెరిగాయి. దశల వారీ మద్య నిషేధమన్న ప్రభుత్వం.. ఆదాయం పెంచుకోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఏపీలో మద్య నిషేధం హుళక్కే అంటూ విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి.



## మెగా డాడీతో ఫ్రెండుతో శర్వా నైట్ పార్టీ




వెర్సటైల్ స్టార్ శర్వానంద్ ఒక్కో మెట్టు నిర్మించుకుంటూ తనకంటూ ఒక స్థాయి ఉందని నిరూపించాడు. టాలీవుడ్ లో వైవిధ్యమైన కంటెంట్ ని ఎంపిక చేసుకుని ప్రయోగాత్మకంగా ముందుకు సాగే హీరోగా అతడికి గుర్తింపు ఉంది. ఇక శర్వానంద్ కి మెగా అండదండల గురించి తెలిసిందే. అతడు మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో ఒక సభ్యుడి తరహా. చరణ్ కి క్లోజ్ ఫ్రెండ్. ఒకే కంచం ఒకే మంచం అనేంత జిగిరీ దోస్తులు ఈ ఇద్దరూ.ఇదిగో ఈ ఫోటోగ్రాఫ్ చూసిన వారికి ఆ విషయం ఇట్టే అర్థమవుతుంది. మెగా డాడీ చిరంజీవి .. క్లోజ్ ఫ్రెండ్ రామ్ చరణ్ తో శర్వా ఇచ్చిన ఫోజ్ చూస్తుంటే అతడంటే మెగా హీరోలకు ఎంతటి అభిమానమో అర్థం చేసుకోవచ్చు. స్నేహానికి విలువిచ్చే చెర్రీ అసలు శర్వాని విడిచి ఉండరని చెబుతుంటారు.

అతడి విలక్షణ శైలి అతడి బలం..

టాలీవుడ్ ఇప్పటివరకు చూసిన యంగ్ అండ్ మోస్ట్ టాలెంటెడ్ హీరోల్లో శర్వానంద్ శైలి ఏ ఇతర హీరోతో పోల్చినా విభిన్నం. అది అతడి కెరీర్ ఎదుగుదలకు సహకరిస్తోంది. పైగా జయాపజయాలతో సంబంధం లేకుండా శర్వా తనను తాను మలుచుకున్న తీరు కూడా ఆశ్చర్యకరం. చివరిగా ఒకే ఒక జీవితం చిత్రంలో నటించిన ఈ ప్రతిభావంతుడు కొత్త సంవత్సరాన్ని ఘనంగా మెగా కాంపౌండ్ లో జరుపుకున్నాడు. మెగాస్టార్ చిరంజీవి- రామ్ చరణ్ లతో ఈ సెలబ్రేషన్ ఎంతో ప్రత్యేకమైనది. 31 మిడ్ నైట్ మెగాస్టార్ చిరంజీవి తో ప్రత్యేకంగా కొత్త సంవత్సర వేడుకలను ఆస్వాధించాడు.

## రవితేజతో ప్రేయసిగా చేసి ఇప్పుడు వదినగా..?



హీరోయిన్లు కెరీర్ లో ఎప్పుడు ఎలాంటి ఛాన్స్ లు వస్తాయన్నది చెప్పడం కష్టం. టాలీవుడ్ లో దాదాపు కెరీర్ ముగిసింది అనుకున్న ఒక హీరోయిన్ మళ్లీ ఇక్కడ వరుస సినిమాలతో అదరగొడుతుంది. కమల్ గారాల పట్టి శృతి హాసన్ తెలుగులో వరుస సినిమాలతో బిజీ అయ్యింది. సీనియర్ హీరోలు చిరంజీవితో వాల్తేరు వీరయ్య బాలకృష్ణతో వీర సింహా రెడ్డి సినిమాలు చేసిన శృతి హాసన్ ప్రభాస్ తో సలార్ సినిమాలో కూడా జత కట్టింది.శృతి హాసన్ కి తెలుగులో ఇలా ఒకేసారి ఫ్యాన్సీ ఆఫర్స్ రావడం ఆమె ఫ్యాన్స్ కి కూడా షాక్ అయ్యేలా చేస్తుంది. సీనియర్ హీరోలతో జోడీ కట్టేందుకు కొందరు హీరోయిన్స్ ఆలోచిస్తారు కానీ శృతి మాత్రం అందుకు డేర్ చేసింది. ఇదిలా ఉంటే ఒకే హీరోతో ప్రేయసిగా భార్యగా చేసిన శృతి హాసన్ ఇప్పుడు కొత్త సినిమాలో వదిన పాత్రలో నటించాల్సి వచ్చింది. ఇంతకీ ఆ హీరో ఎవరంటే రవితేజ అని తెలుస్తుంది.రవితేజ తో శృతి హాసన్ బలుపు క్రాక్ సినిమాల్లో నటించింది. బలుపు సినిమాలో లవర్ గా నటించగా.. క్రాక్ లో భార్యగా చేసింది. అయితే ప్రస్తుతం చిరంజీవి హీరోగా చేస్తున్న వాల్తేరు వీరయ్య సినిమాలో శృతి హాసన్ రవితేజకి వదిన పాత్రలో కనిపిస్తుందట. చిరంజీవి రవితేజ అన్నయ్య పాత్ర చేస్తున్నట్టు తెలుస్తుంది. సో అలా చూస్తే శృతి హాసన్ రవితేజకి వదిన పాత్ర చేస్తున్నట్టు లెక్క. హీరోయిన్ కెరీర్ స్పాన్ లో సోలో ఛాన్స్ లు రాకపోతే వారు కూడా క్యారెక్టర్ ఆర్టిస్టులుగా చేయాల్సి వస్తుంది. కానీ కెరీర్ మంచి పీక్స్ లో ఉన్నప్పుడే శృతి హాసన్ ఇలా రవితేజకి వదిన పాత్రలో నటించడం షాక్ ఇస్తుంది. చిరు వాల్తేరు వీరయ్య సినిమాలో రవితేజకి జోడీగా కేథరిన్ త్రెసా నటించిందని తెలుస్తుంది. 2023 లో శృతి హాసన్ టాప్ లేపేయబోతుందని చెప్పొచ్చు. ఈ 3 సినిమాలు భారీ సినిమాలు కావడంతో తప్పకుండా శృతి హాసన్ మైలేజ్ పెంచేలా ఇవి ఉంటాయని చెప్పొచ్చు.

## నిజాన్ని చూపించే విరూపాక్ష విశ్వరూపం!




మెగా మేనల్లుడు సాయితేజ్ లైన్ లోకి వచ్చేసిన సంగతి తెలిసిందే. కొత్త సినిమాల విషయంలో మూసధోరిణి వదిలినట్లే కనిపిస్తుంది. పాత పద్ధతికి స్వస్తి పలికి ట్రెండింగ్ హిట్ కాన్సెప్ట్ ల వైపు అడుగులు వేస్తున్నాడు. ఇటీవలే కార్తీక్ దండుతో కూడా కొత్త సినిమా విరూపాక్ష లాంచ్ చేసిన సంగతి తెలిసిందే. ఇదొక మిస్టికల్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు.ఇప్పటికే రిలీజ్అ యిన చిన్న టీజర్ గ్లింప్స్ తోనే సినిమాపై అంచనాలు అంతకంతకు పెంచేసారు. గ్లింప్స్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. సస్పెన్స్ ఇంటెన్స్ థ్రిల్లర్ అని గ్లింప్స్ తోనే క్లారిటీ వచ్చేసింది. అజ్ఞానం భయానికి మూలం..భయం మూఢ నమ్మకానికి కారణం. ఆనమ్మకమే నిజమైనప్పుడు..ఆ నిజం జ్ఞానానికి అంతు చిక్కనప్పుడు అసలు నిజాన్నిచూపించే మరో నేత్రం విరూపాక్ష అంటూ గ్లింపక్స్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించింది.నైట్ షూట్ సన్నివేశాలు ఇంటెన్స్ మోడ్ లోకి తీసుకెళ్లాయి. సాయితేజ్ న్యూ లుక్ కొత్త ఫ్రెష్ ఫీల్ ని తీసుకొచ్చింది. తాజాగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మరో కొత్త పోస్టర్ రిలీజ్ చేసారు. యాక్షన్ పోస్టర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. మిస్టరీని ఛేధించే క్రమంలో ఎదురైన సవాళ్లను ఎలా అధిగమిస్తున్నాడు? అన్నది పోస్టర్లో రివీల్ చేసారు.బ్యాక్ గ్రౌండ్లో వాతావరణం అంతా భయానకంగా కనిపిస్తుంది. కాలుతోన్న చెట్లు... విరూపాక్ష చేతిలో బలమైన కర్ర..తీక్షణమైన చూపు పరిశీలిస్తే బలమైన శక్తులతోనే పోరాటం చేస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి విరూపాక్ష ఒక్కో అప్ డేట్ సినిమాకి మంచి హైప్ ని తీసుకొస్తుంది. టీజర్..ట్రైలర్ రిలీజ్ తో మరింత బజ్ క్రియేట్ అవుతుంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తెలుగు..హిందీ..తమిళ్..కన్నడ..మలయాళ భాషల్లో ఏప్రిల్ 21 రిలీజ్ అవుతుంది. ఈచిత్రాన్ని బీ.వీ.ఎస్ .ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు.

## ఆ శుభవార్త వినగానే కన్నీళ్లొచ్చేశాయి!: చిరు



మెగాస్టార్ చిరంజీవి లెగసీని ముందుకు నడిపిస్తున్న రామ్ చరణ్ మునుముందు భారీ లక్ష్యాలతో కెరీర్ ని ముందుకు నడిపిస్తున్న సంగతి తెలిసిందే. చిరంజీవి నటవారసుడిగా ఇన్నేళ్లలో అతడు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొన్నాడు. ఎంతగా మెగాభిమానుల అండదండలున్నా తనను తాను నిరూపించుకునేందుకు తారా తీరంలో తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు కఠోరంగా శ్రమించాడు.ఇటీవలే అతడు తండ్రి కాబోతున్నాడన్న వార్త మెగాభిమానుల్లో కోలాహాలం నింపింది. రామ్ చరణ్- ఉపాసన జపాన్ టూర్ ముగించుకుని వచ్చి ఆ శుభవార్తను ప్పేందుకు జూబ్లీహిల్స్ లోని మెగాస్టార్ ఇంటికి వచ్చారట. ఈ విషయాన్ని చిరు స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.ఆ మాట చెప్పగానే తనకు కన్నీళ్లు వచ్చేశాయని అన్నారు. ఆరేళ్ల పాటు ఈ శుభవార్త కోసమే ఎంతో ఆత్రంగా వేచి చూశామని అలాంటి శుభవార్త విన్నందుకు సంతోషంలో ఆనందభాష్పాలు వచ్చాయని తెలిపారు. నా కోడలు ఉపాసన తల్లి కాబోతోందన్న వార్తతో నేను - సురేఖ పట్టరాని సంతోషానికి గురయ్యాం. ఈ విషయాన్ని మూడో నెల తర్వాత అభిమానులకు వెల్లడించాం.. అని చిరు తెలిపారు.నిజానికి మెగాస్టార్ చిరంజీవి అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించక ముందే ఉపాసన తన సామాజిక మాధ్యమాల్లో ఫ్రెగ్నెన్సీ శుభవార్తపై చిన్న పాటి హింట్ ఇచ్చారు. కానీ దానిని అభిమానులు అంతగా గమనించలేదు. ఎట్టకేలకు ఆ శుభవార్త మెగాస్టార్ నోటి వెంట వినడం అమితానందాన్ని కలిగించింది. చరణ్- ఉపాసన జంట పదో వివాహ వార్షికోత్సవం జరుపుకున్న వేళ ఈ శుభవార్తను అందించారు.త్వరలోనే ఒక వారసుడు లేదా వారసురాలుని తమ ఇంటికి ఆహ్వానిస్తున్న ఈ శుభ సందర్భంలో రామ్ చరణ్ తన స్టార్ డమ్ ని అనంతంగా విస్తరించేందుకు సన్నాహకాల్లో ఉన్నారు. నిజానికి చిరుతనయుడు రామ్ చరణ్ పెళ్లి జరిగే సమయానికి అసాధారణ స్టార్ డమ్ ని ఛేజిక్కించుకోలేదు. అప్పటికి మగధీర లాంటి బ్లాక్ బస్టర్ ఉన్నా తాను ఇంకా పూర్తి స్థాయిలో సంతృప్తి చెందే వేరొక బంపర్ హిట్ కోసం ఎదురు చూస్తూ ఉన్నాడు. కొన్ని యావరేజ్ లతో కెరీర్ ని నెట్టుకొచ్చిన చాలా కాలానికి ధృవ- రంగస్థలం లాంటి బ్లాక్ బస్టర్లు అతడు ఆశించిన స్టార్ డమ్ ని అందించాయి.అప్పటివరకూ అతడు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు.

## ఆరడుగుల బుల్లెట్టు ముసుగుతో కన్ఫ్యూజ్ చేసాడు!



ఆరడుగుల బుల్లెట్టు ఖుషి ఖుషీగా కనిపించాడు. డాడ్ నటించిన క్లాసిక్ హిట్ ఖుషి థియేటర్ లో సందడి చేశాడు. అయితే అతడిని గుర్తు బట్టడంలోనే అక్కడికి విచ్చేసిన అభిమానులు తడబడ్డారు. ఎందుకంటే మిసైల్ లాంటి కుర్రాడు సైలెంట్ గా ఒక సామాన్యుడిలా థియేటర్ కి వచ్చి అందరితో కలిసిపోయి ఏమీ తెలియనట్టు ఈ సినిమా చూడటమే దీనికి కారణం. ఇదంతా ఎవరి గురించి అంటే? ఇంకెవరు.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ వారసుడు అఖీరా నందన్ గురించే.తాజాగా సోషల్ మీడియాలో లీకైన ఫోటోలను చూస్తే ఒక విషయం అర్థమవుతుంది. అతడు పులిబిడ్డ అనే సంకేతం ఇస్తూ ఆ పింక్ హుడీ టీషర్ట్ పై లోగో స్పష్టంగా కనిపించింది. అలాగే అతడు తనని ఎవరూ గుర్తు పట్టకుండా పింక్ హుడీ ఫేస్ మాస్కుతో జాగ్రత్త పడ్డాడని కూడా అర్థమవుతోంది. అతడు నిలబడితే ఆరడుగుల బుల్లెట్టు నిలబడినట్టే ఉంటుంది. ఈజీగా గుర్తు పట్టేస్తారు.. కానీ అక్కడ సైలెంటుగా కూచుని కనిపించాడు. కళ్లజోడు సవరించుకుంటూ అమాయకంగా కనిపించాడు.నిజానికి టాలీవుడ్ లో ప్రభాస్- రానా- వరుణ్ తేజ్ ల తర్వాత అంత హైట్ ఉండే కుర్రాడు ఎవరు అంటే అఖీరా నందన్. త్వరలోనే హీరోగా ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతున్నాడు. అయితే ఈ విషయాన్ని ఇప్పటికి పవన్- రేణు దేశాయ్ సన్నిహిత బృందాలు రహస్యంగా ఉంచాయని గుసగుస వినిపిస్తోంది. అఖీరా ఓవైపు అకడమిక్ విద్యాభ్యాసం పూర్తి చేస్తూనే నటుడిగా అవసరమైన అన్నిరకాల స్కిల్స్ పైనా స్టడీ చేస్తున్నాడనేది ఒక గుసగుస. ఇక పవన్ లెగసీని ముందుకు నడిపించే వారసుడిగా దూసుకురావాలంటే కచ్చితంగా అతడిని ఇప్పటి నుంచే సానబట్టాల్సి ఉంటుంది. ఆ మేరకు పవర్ స్టార్ ఆలోచనలు సాగుతున్నాయని కూడా గుట్టు లీక్ అయ్యింది.సూపర్ హిట్ క్లాసిక్ మూవీ ఖుషిని మళ్లీ థియేటర్లలో రీరిలీజ్ చేయడంతో పవన్ కళ్యాణ్ అభిమానులు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని దేవి థియేటర్ కి పోటెత్తాడు. అభిమానులందరి మధ్యా ఆ చురుకైన కుర్రాడు సైలెంట్ గా కూచుని కనిపించాడు.

## కోవై సరళపై ప్రశంసల వెల్లువ!

తమిళ తెలుగు భాషల్లో హాస్యనటిగా ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్న తమిళ నటి కోవై సరళ. తెలుగు సినిమాల్లో బ్రహ్మానందంకు హిట్ పెయిర్ గా కనిపించి ప్రేక్షకుల్ని తనదైన మార్కు హాస్యంతో నవ్వులు కురిపించింది. విలక్షణమైన మేనరిజమ్స్ తో హాస్య నటిగా తమిళ తెలుగు భాషల్లో ప్రత్యేకతని చాటుకున్న కోవే సరళ 2015లో త్రిష నటించిన నాయకి తరువాత తెలుగు సినిమాలకు దూరంగా వుంటూ వస్తోంది. తను నటించిన తమిళ డబ్బింగ్ సినిమాలు తెలుగులో రిలీజ్ అవుతున్నా కానీ తెలుగు సినిమాలకు మాత్రం కోవై సరళ వయసు రీత్యా దూరంగా వుంటూ వస్తోంది.తమిళం సినిమాలకే పరిమితం అవుతూ వస్తున్న కోవై సరళ ఇప్పటి వరకు తమిళంలో 160కి పైగా సినిమాల్లో నటించింది. తాజాగా ఆమె నటించిన 169వ మూవీ సెంబి. ప్రభు సాల్మన్ దర్శకుడు. ప్రేమ ఖైదీ అరణ్య వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన ప్రభుసాల్మన్ ఈ మూవీని రూపొందించాడు. రానాతో ప్రభు సాల్మన్ చేసిన అరణ్య మంచి సందేశంతో రూపొందినా ఆశించిన స్థాయిలో మాత్రం ఆకట్టుకోలేకపోయింది.ఈ సినిమా తరువాత కొంత విరామం తీసుకున్న ప్రభు సాల్మన్ మరో విభిన్నమైన కథతో తాజాగా సెంబి మూవీని రూపొందించాడు. ఇందులో కోవై సరళ కీలక పాత్రలో నటించింది. అశ్ఇన్ కుమార్ తంబి రామయ్య ఇతర పాత్రల్లో నటించారు. ప్రభు సాల్మన్ తన ప్రతీ సినిమాని కొండలోయల్లో అడవుల్లో నివసించే గిరిజనుల నేపథ్యంలో చేస్తుంటారు. వారి జీవితాల్లోని సంఘటనలని కథలుగా ఎంచుకుంటూ సినిమాలు చేస్తుంటారు. సెంబి సినిమాకు కూడా ఇదే తరహాలో తన మనవరాలిపై హత్యాయత్నం చేసిన వారిపై ఓ మహిళ చేసిన పోరాటం నేపథ్యంలో ఈ సినిమాని రూపొందించాడు.ఎలాంటి హడావిడీ లేకుండా ఈ మూవీ తమిళంలో డిసెంబర్ 30న విడుదలైంది. గతంలో ఈ మూవీలోని కోవై సరళ స్టిల్స్ ఆమె మేకోవర్ పలువురిని షాక్ కు గురిచేసింది. గతంలో చేయని సరికొత్త పాత్రలో కోవై సరళ నటించిన తీరు పట్ల పలువురు సెలబ్రిటీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వీరతాయి పాత్రలో కోవై సరళ పలికించిన అభినంపై ప్రస్తుతం విమర్శకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కమల్ హాసన్ సైతం ప్రశంసలు కురిపిస్తుండటంతో సెంబి ఇప్పుడు తమిళనాట చర్చనీయాంశంగా మారింది.




"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com